హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఉదయం • హైదరాబాదు • మంగళవారం 21-12-1976

THE ANDHRA PATRIKA

Regd No H/HD 231

Licenced to Post Without Prepayment

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

నంపుటం: 63 సంచిక: 256 పుటలు: 8 వెల: 30 పైసలు

మీకుటుంబ ఆరోగ్య రక్షణి

ఏమ్ సైదు విధానాలు అనే పుస్తకములో 500 రోగాలు మరియు లక్షకొలదులు వాళ్ళ వారలకు, ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, హోమియో, బాయోచెమిస్ట్రీ ఇవి 5 విధానాల మందులు, అర్థం అనుభవంగల డాక్టర్లు చివరించారు. మందులు తయారు చేసుకోవడానికి తగ్గట్టు యింట్లోవారికి అల్లం, జలకర్జ, వెల్లుల్లి, మిరియాలు, యింగువ వంటివాటితో రోగాలు నయం చేసుకొనే పద్ధతులు కూడా వివరించారు. గృహస్థులకు, ఉద్యోగులకు, ఉపయోగం అభిమానవస్తకంలో రోగానికి కంగారు పడకుండా మీ ఇంట్లో 5 పెద్దదాక్టర్లు ఉన్నట్లుగా రక్షణ ఇస్తుంది. దీని ఉపయోగం ఆలుబిడకి తెలియకుండా కొనుగోలు చేసుకోవడానికి వీలుగా మీ పుస్తకం ధర రూ. 20, లియిస్తా వెంటనే వ్రాసి తెప్పించుకొనేవారికి తగ్గింపు ధరలో రూ. 15, తపాలా ఖర్చు రూ. 5 అవుతుంది. ఈ తగ్గింపు ధర పుస్తకప్రచురణకర్తలు మీ పుస్తకం కొనుక్కోవడానికి ప్రత్యేకమైన ప్రచురణలు, 5/3 ఆర్టీ, పంజాగుట్టకాలనీ, హైదరాబాద్ - 4 లో వెంటనే వ్రాయండి!

ఐదు చిన్న నీటి పథకాల ద్వారా మరో 45 వేల ఎకరాలకు నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21: వచ్చే జూన్‌లో 5 కొత్త మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి కావడం ద్వారా 45 వేల ఎకరాలకు నీటి వసతి లభిస్తుంది.

మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు సోమవారం ఉదయం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జూన్ నాటికి అంతలాను (శ్రీకాకుళం జిల్లా) కోనాము (విశాఖజిల్లా) పెద్దవాగు (ఖమ్మం జిల్లా) కణుపూరు కాల్వ విస్తరణ, (నెల్లూరు జిల్లా) గండిపాలెం కాల్వ (నెల్లూరు జిల్లా) పూర్తి అవుతాయని ఈ మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణానికి దాదాపు రు. 9 కోట్లు ఖర్చు అయిందని తెల్పారు.

1977 డిసెంబరు నాటికి మరో 4 మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాగలదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో గత ఏడాది 6, వర్తమాన సంవత్సరంలో 14 మధ్యతరహా నీటిపారుదల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఏటి ఏడాది బడ్జెట్‌లో మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులకు రు. 18 కోట్లకు తగ్గకుండా నిధులు కేటాయించడం జరుగుతుందని శ్రీ కృష్ణమూర్తినాయుడు తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లాలో నంశధార ప్రాజెక్టు ఎడమ కాల్వ నుండి ఏటా జూన్‌లో 50 వేల ఎకరాల ఆయకట్టుకు నీటిపారుదల వసతి కలిగించబడుతుందని మంత్రి చెప్పారు. నంశధార ప్రాజెక్టు ప్రథమదశ 1979 జూన్‌కు పూర్తి కాగలదని ఆయన అన్నారు. తొలి దశ పూర్తి అయ్యేసరికి 150 వేల ఎకరాలకు నీటివసతి లభిస్తుంది. 1978 జూన్‌లో మరో 50 వేల ఎకరాలకు నీటివసతి లభించగలదని ఆయన వివరించారు. నంశధార ప్రాజెక్టు తొలి దశ పూర్తి చేయడానికి రు. 20 కోట్లు ఖర్చు కాగలదని అంచనా. ఈ ప్రాజెక్టుకు వచ్చే ఏడాది రు. 5 కోట్లు కేటాయించనున్నట్లు శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెల్పారు.

నీళ్లగాబులో పడి చిన్నారి పాప దుర్మరణం

మర్యాగూడ, డిసెంబరు 21: చేతులు కడుక్కోవడానికి నీళ్ళ గాబు దగ్గరికి వెళ్ళిన ఒక చిన్నారి పాపలు గాబులో పడి ప్రాణాలు విడిచిన విషాద సంఘటన ఒకటి ఇక్కడ జరిగింది.

ఈ పాప వల్లూరు మూడు సంవత్సరాలు. పేరు సుల్తానా బేగం. స్థానిక వాగార్జున డిగ్రీ కాలేజ్‌లో ఆర్టిస్టుగా పని చేస్తున్న ఎం.డి. యూసఫ్ కుమార్తె.

పాపకు అన్నం తినిపించి మూతి, చేతులు కడుక్కుర్మన్ని తల్లిదండ్రులు నీళ్ళ గాబు దగ్గరికి పంపించారు. పాప అలవాటు ప్రకారం గాబు దగ్గరికి వెళ్ళింది. అప్పుడే అక్కడ నీళ్ళు లేవు. చాలా అడుక్కు వున్నాయి. నీళ్ళ అడుక్కు వెళ్ళి పెద్ద లోతు కనబడ్డారికి చూసింది. అంతే. కాళ్ళు జారిపోయి తల్లి గాబులో పడింది. నీళ్లలో పూర్తిగా మునిగిపోయి కన్నుమూసింది.

ప్రతిభలు పాపను తల్లిదండ్రులు పాతిపెట్టారు. స. వి.

చిన్న రైతులకు సహకార పరపతి: షానవాజ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21: సమాజంలో అలక్ష్యానికి గురైన ముఖ్యంగా చిన్నరైతుల పరపతి అవసరాలు తీర్చడంలో సహకార రంగం తమ వ్యవసాయ సన్నద్ధతను గావించాలని వ్యవసాయశాఖ సహాయమంత్రి షానవాజ్ ఖాన్ సోమవారం ఇక్కడ చెప్పారు.

సహకార వ్యవసాయ పరపతి గురించిన సమావేశం ప్రారంభిస్తూ, సహకార రంగంలో లభించే నిధులను న్యాయంగా పేద రైతులకు వారి ఆధీనంలో వున్న భూమిని బట్టి ఒక నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయాలని సూచించారు. జాతీయ సహకార యూనియన్ ఈ సమావేశం ఏర్పాటు చేసింది.

"పెద్దరైతులతో పోల్చితే చిన్నరైతులకు పంపిణీ అయిన సహకార నిధులు చాలా కొద్ది శాతమేనని రిజర్వు బాంకు పరిశీలనలో తేలింది. ఈ ధోరణ తప్పుదోవదని ఎవరికీ—పేద న్యాయాన్ని తగ్గించడం సాధ్యం కాదు. 1975 లో రాష్ట్ర మంత్రులు చేసిన సిఫార్సుల మేరకు పెక్కు రాష్ట్రాలు శాసనాలు చేశాయి. రైతులందరూ విధిగా సహకార పరపతి సంఘాలలో చేరేట్లు చూడడం జరిగింది. మిగిలిన రాష్ట్రాలు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఇట్టి శాసనాలు చేయగలవని ఆశిస్తాను.

"72 వేల సహకార సంఘాలు పటిష్టం గావించబడినవి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రైతులు అవసరాలను అవి తీర్చే స్థితిలో వుంటాయి. గ్రామీణ ఋణ భారం తగ్గించడం చాలా అవసరం. ఈ విషయంలో ఇతర ఆధారాలు హరించిపోయిన నందున సహకార వ్యవస్థ ఈ పరపతి రంగంలో ప్రవేశించి తోడ్పడుతుంది."

భారతీయ మహిళా క్రికెట్ జట్టుకు 4 వ విజయం

పాల్‌మర్‌స్టన్‌నార్త్ (న్యూజిలాండ్), డిసెంబరు 21: ఈ దేశంలో పర్యటిస్తున్న భారత మహిళల క్రికెట్ జట్టు, మౌంట్ మౌంగనుయ్ జట్టుతో 50 ఓవర్ల మ్యాచ్‌లో పోటీపడింది. దీనిలో భారతజట్టు ఘన విజయం లభించింది.

స్కోరు వివరాలు: భారత్ (222 పరుగులు: శాంత రంగస్వామి 77, ఎస్వీనీకం 40 పరుగులు, మాడాక్ — జోన్స్ ఐదు వికెట్లు. 102 పరుగులకు నిష్క్రమించారు. 41. శాంతరంగస్వామి 3 వికెట్లకు 24 పరుగులు.)

వాతావరణం

హైదరాబాదు డిసెంబర్ 21: నగరంలో నిన్నటి వాతావరణ వివరాలు

గరిష్ఠ ఉష్ణోగ్రత	27 డి.
కనిష్ఠ ఉష్ణోగ్రత	15 డి.
గాలిలో తేమ	46 శాతం

రాష్ట్రంలో పూర్తిగా గోవధ నిషేధిస్తూ ఆర్డినెన్స్

హైదరాబాద్, డిసెంబరు 21: 1976వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం, పశువుల పరిరక్షణ ఆర్డినెన్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. ఈ ఆర్డినెన్సు ఈనెల 19వ తేదీనుండి అమలులోకి వచ్చింది.

రాష్ట్రంలో గోవులు, అవుదూడలు, గేదె దూడల వధ పూర్తిగా నిషేధం, పాడికి, సంతతికి, లాగుడుకు లేక వ్యవసాయ ప్రయోజనాలకు తత్సంబంధమైన విషయాలకు పనికివచ్చే కొన్ని యితర పశువుల పరిరక్షణ లూ ఆర్డినెన్సులోని ప్రధానాంశాలు. ఈ ఆర్డినెన్సును అనుసరించి అవులు, పెయ్యలు, అవుదూడలు, గేదె దూడల వధను పూర్తిగా నిషేధించారు.

ఆర్డినెన్సు (4) ఎ. సెక్షన్ క్రింద ఆయా ప్రాంతాలకు నియమితులైన అర్హత గల అధికారులనుండి ఆయా జంతువులకు సంబంధించి వ్రాతమూలకమైన సర్టిఫికేటు పొందకుండా ఏ వ్యక్తీ ఎద్దు, కోడెదూడ, దున్నలు, గేదెలను వధకు యివ్వరాదు. వధించ చేయరాదు.

ఈ ఆర్డినెన్సును అనుసరించి యిటువంటి నేరాలు న్యాయ విచారణ జరిపి, శిక్షించ దగ్గవి. ఈ నేరాలు చేసిన వారికి ఆరు నెలల వరకు జైలు శిక్ష గానీ, రు. 1000—ల మేరకు జరిమానా గానీ, రెండూగానీ విధించవచ్చు.

వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పరిశ్రమల స్థాపన: శ్రీ పయి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21: ప్రాంతీయ అసమానతలను తొలగించడంలోను, వెనుకబడిన ప్రాంతాలలో క్రమానుగతమైన అభివృద్ధి సాధించడంలోను చెప్పుకోతగిన ప్రగతిని సాధించలేదని, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పయి సోమవారం సాయంత్రం ఇక్కడ పేర్కొన్నారు.

'ఎడ్మిన్‌స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా' 10 వ వ్యవస్థాపక దినోత్సవంలో శ్రీ పయి ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన వ్యూహం రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల పురోభివృద్ధికి చిన్న తరహా, కుటీర, గ్రామీణ పరిశ్రమల స్థాపన దోహదం చేయగలదని ఆయన వివరించారు.

తొలుత ఎడ్మిన్‌స్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. పి. సేన్ స్వాగతం చెప్పారు.

శ్రీ పయి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ 5 వ ప్రణాళిక మిగిలిన రెండు సంవత్సరాల్లో ప్రభుత్వరంగం పరిశ్రమల్లో రు. 20 వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని సంకల్పించినట్లు తెల్పారు. పొదుపు, పెట్టుబడులు పెంచడానికి సకల చర్యలు తీసుకోవాలని, ఇటీవల గౌహతిలో జరిగిన పి. ఐ. సి. సి. సమావేశం గట్టిగా కోరిందని ఆయన వివరించారు.

ప్రతి 6 నెలలకు ఒక మేనేజర్ శిక్షణ కేంద్రం నెలకొల్పాలని సంతకు అమితవ్యయం అవుతుందని, అలాగే బాంబే హైలో చమురు ఉత్పత్తులను, జయటకు సరఫరా చేసే గొట్టపు లైనుల నిర్మాణానికి రు. 600 కోట్లు ఖర్చు కాగలదని శ్రీ పయి వివరించారు. గృహ నిర్మాణాన్ని కూడా పరిశ్రమవలె భారీ ఎత్తున చేపట్టవలసిన అవసరం కలదని ఆయన వక్కాణించారు.

మనం నెలకొల్పదలచిన అర్థిక, సాంఘిక వ్యవస్థకు అనుగుణంగా ఈ సందర్భంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు నిర్వహించవలసిన పాత్ర గురుతరమైనదని పయి పేర్కొన్నారు. ప్రైవేట్‌రంగం ప్రభుత్వ ధానాలు, జాతీయ ప్రాధాన్యతల నమసరించి నడుచుకోవాలని ఆయన ఉద్బోధించారు.

గ్రామీణ సర్వతోముఖాభివృద్ధి గురించి శ్రీ పయి ప్రస్తావించి, తోళ్ళు, నూనె, టుకలు, పెంకులు, గృహనిర్మాణానికి వలసిన ముడి వస్తువుల, పడ్డంగల, లోక్ పరిశ్రమోత్పత్తి మొదలైన కార్యక్రమాలు, భాది, గ్రామోద్యోగ సంస్థ సహకారంతో పెంటనే చేపట్టాలని ఆయన సూచించారు. ఈ విషయంలో తాత్సారం తగదని ఆయన హెచ్చరించారు. అయితే వివిధ పథకాల వారి ద్వారా నడచే ఈ గ్రామీణ పరిశ్రమలు ఆధునిక రీతులో చేపట్టబడాలని ఆయన కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం వ్యవసాయ ప్రతిపదికపైగల పరిశ్రమలన అభివృద్ధి పరచి, పటిష్టం చేయడమేగాక సున్నితమైన వస్తువుల ఉత్పత్తి కూడా వికేంద్రీకరణ జరగాలని, వాటి ఉత్పత్తిని కూడా గ్రామాలక తరలించాలి ఆయన అన్నారు. అల్పాదాయ వర్గాల కొనుగోలు శక్తిని పెంచేవిధంగా ఉపాధి సౌకర్యాలను విస్తృతంగా కల్పించాలని ఆయన చెప్పారు.

బలహీనవర్గ పరిశ్రమలు యూనమాన్యమయి గట్టిపడడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఆయా పరిశ్రమలలో ధనం దుర్వినియోగాన్ని చేసే పాలక వర్గం చేసే పాలకవర్గం డైరెక్టర్లు, అధ్యక్షులను తొలగించి, వారిస్థానే కొత్త వారిని నియమించడానికి వీలుగా, పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధీకరణ చట్టాన్ని సవరించాలని యోచిస్తున్నట్లు శ్రీ పయి వెల్లడించారు.

పారిశ్రామికోత్పత్తిలో ఇప్పుడు లభిస్తున్న ఫలితాలు 1977—78 లో కూడా కొనసాగగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. వర్తమాన సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తులలో 9 నుండి 10 శాతం పెరుగుదల వుండగలదని అంచనా వేస్తున్నట్లు ఆయన తెల్పారు.

భూముల దురాక్రమణ: భూస్వాములకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హెచ్చరిక

మహబూబ్‌నగర్, డిసెంబరు 21: లక్షమంగా అక్రమించుకున్న భూముల నుంచి భూస్వాములను తొలగించడానికి 'సైన్యా' నిబంధనలు ఉపయోగించడానికి ప్రభుత్వం వెనుకాడదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హెచ్చరించారు. అచ్చం పేటలో బలహీన వర్గాల వారు, చిన్నసన్నకారురైతుల సమావేశంలో సోమవారనాడు ప్రసంగిస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు.

అలా భూస్వాములు ఖాళీ చేసిన భూములను భూములు లేని పేదలకు కేటాయిస్తాం అన్నారాయన. పేదవారిని సంతృప్తి పరచకుండా భూస్వాములు పీడించడం, బెదిరించడం, ముందు సహించబోము. అలాంటి ఫిర్యాదులేవైనా వస్తే వాటిని గురించి కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంటు లాంటి వారు స్వయంగా విచారించాలే గాని, క్రింది అధికారులకు ఆ పని అప్పగించరాదని ప్రభుత్వం ఇటీవల ఉత్తరువులు జారీ చేసిందని ఆయన చెప్పారు.

అదనపు పోలీసు సూపరింటెండెంటు ఆధ్వర్యంలో ఇలాంటి కేసుల పరిశీలనకు స్వయంగా ముఖ్యమంత్రి సర్క్యులర్లో పని చేసే ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియ చేశారు.

పేదరికాన్ని తొలగించడమే 20 అంశాల ఆర్థిక కార్యక్రమం లక్ష్యం. దీని ప్రయోజనాలు గుడిసెవాసులకు లభించాలని ప్రభుత్వ పట్టుదలతో కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం అమలు సమీక్షించేందుకు జిల్లాకొక సంస్థాన్ని ఒకమంత్రి అధ్యక్షతన ఏర్పాటైంది అన్నారాయన.

మహబూబ్ నగర్ జిల్లాలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం అమలుకు అన్ని విధాలా కృషి జరుగుతోంది అని అన్నారు. జిల్లాలో పేదలకు 1.55 లక్షల బంజరు భూమిని పంపిణీ చేసినందుకు ఆయన సంతృప్తి వెల్లడించారు. వాణిజ్య బాంకులు, ఇతర సంస్థలు తెచ్చే ఋణాలతో ఈభూమి అంతా సాగులోకి రావాలని కోరారు.

హరిజన సంక్షేమ శాఖమంత్రి శ్రీ సి. మహేంద్రనాథ్ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, చెంచు, ఎరుకుల, లంబాడీ, వడ్డెర కులాలవారిని పెడ్యాలు జాతుల జాబితాలో చేర్చవలసిన అర్థించారు. జిల్లాలో బలహీన వర్గాల సమున్నతికరణకు కాంక్రీట్ పథకం అమలు జరుపుతామన్నారు. అచ్చం పేటలో పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రారంభంలో అభ్యర్థన సంఘాధ్యక్షుడు శ్రీ బి. తామోదర రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. శ్రీయుతులు కె. సుబ్రమణ్యం నాయుడు, ఎం. రామచంద్రారెడ్డి, పి. హనుమంతరావు, ఎం. బి. గౌతమ్, శాసన సభ్యులు ఎస్. నరసప్ప, కె. రంగదాసు కూడా మాట్లాడారు. శ్రీ ఎం. గోపాల రెడ్డి వందన సమర్పణ చేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి 33—11 కె. వి. సబ్‌స్టేషన్ ప్రారంభించారు. మార్కెటింగ్ యార్డులో రైతుల విశ్రాంతి గృహానికి శంకుస్థాపన చేశారు. బలహీన వర్గాలకు స్టేట్‌బాంక్ ఆఫ్ హైదరాబాదు సమకూర్చిన రు. 65,500లను పంపిణీ చేశారు.

వ్యవసాయ పరికరాల స్థాయిని పెంచాలి: ఉపరాష్ట్రపతి జీత్తి సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21: గ్రామీణ వార్తాపత్రికలు, సేద్యపు విషయాల పత్రికలు రైతులకు బాగా ఉపయోగపడేట్టు చూడడానికి వాటి స్థాయిని పెంపొందించాలని ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి విజ్ఞప్తి చేశారు.

దేశంలో ప్రచురింపబడుతున్న సేద్యపు విషయాల పత్రికల పోల్చింటలో రైతుల కొరకు వ్రాయబడే సాంకేతిక విషయాలను సమర్థంగా వ్రాయడంలో నైపుణ్యం కొరవడుతున్నదని ఆయన తెల్పారు.

రైతులలో పాలం పనులకు సంబంధించిన విజ్ఞానాన్ని విస్తృతమైన స్థాయిలో వ్యాపింపజేయడం, సేద్యపు విషయాల పత్రికా రచనను అభివృద్ధి పరచడం అనే ద్వివిధ వ్యూహాన్ని రూపొందించుకోవాలి ఆయన సూచించారు. సేద్యపునమాచారాన్ని అందజేసే జర్నలిస్టులకు ఉద్దేశించబడిన ఐదు రోజుల జాతీయ వర్క్‌షాపుకు ఆయన ప్రారంభోత్సవం జరిపారు. సేద్యపు విషయాల రచనా పద్ధతులు, వ్యవసాయ సాంకేతిక విజ్ఞానాన్ని అందజేయడంలో ఈ జర్నలిజం యొక్క భూమికను గురించి చర్చించడానికి ఈ వర్క్‌షాపు ఏర్పాటు చేయబడింది.

ప్రాంతీయ భాషలలో ఇటువంటి పత్రికలు తగినంతగా లేవని శ్రీ జత్తి తెల్పారు. గ్రామీణాభివృద్ధిలో సేద్యపు సమాచారాన్ని అందించే పత్రికలయొక్క సంపాదకులకు ముఖ్యమైన భూమి ఉన్నదని ఆయన చెప్పారు. సంపాదకులు వ్యవసాయం, సకుగణాభివృద్ధి గ్రామీణ పరిశ్రమల రంగాలలో జరుగుతున్న పరిశోధనను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని ఆయన తెల్పారు.

పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో పనిచేసే శాస్త్రజ్ఞులతో రచయితలు సన్నిహిత సంబంధాలను పెట్టుకోవాలని, రైతుల ఉద్దేశాలు, అవసరాలను గురించి శాస్త్రజ్ఞులు, విధాన నిర్ణేతలకు వారికి తెలియజేస్తూ ఉండాలని జత్తి వివరించారు.

1.5 కోట్ల డాలర్ల ఇంజనీరింగ్ సరకుల ఎగుమతికి ఇటలీతో ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 21: సంప్రదాయమైనవి గాక కొత్తతరపు ఇంజనీరింగ్ సరుకులు 150 లక్షల డాలర్ల విలువ గల ఇటలీకి ఎగుమతి చేసేందుకు గాను ఆ దేశంలోని స్పాంప్రాగెటీ అనే ప్రభుత్వ సంస్థతో ప్రభుత్వ వాణిజ్య సంస్థ (ఎస్. టి. సి.) ఒప్పందం కుదుర్చుకున్నది.

ఈ సొమ్ము గుజరాత్ ప్రభుత్వ ఎరువుల సంస్థ నెలకొల్పనున్న యూరియా కర్మాగారానికి విదేశాలనుంచి దిగుమతి చేసుకునే విడి భాగాలకు సరిపోతుంది. ఈ కొత్త కర్మాగారం రోజుకు 1800 టన్నుల యూరియా ఉత్పత్తి చేయగలదు. ఎస్. టి. సి. గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బి. ఆర్. భండారీ ఈ విషయం తెలియ చేశారు. విదేశాలకు భారీ ఇంజనీరింగ్ ప్రాజెక్టుల కవసరమైన యంత్రాలు, పరికరాలు ఎగుమతికి కొత్త అవకాశాన్ని ఈఒప్పందం కలిగించగలదని ఆయన అన్నారు.

ట్రాంబే విస్తరణ పథకం క్రింద భారత ఎరువుల సంస్థ నెలకొల్పనున్న అమ్మోనియా, యూరియా కర్మాగారాలకు సంబంధించిన కాంట్రాక్టుల విషయంలో పాడ స్పాంప్రాగెటీతో లాంటి ఒప్పందం మరొక దానిపై త్వరలో సంతకాలు చేయగలమని ఆయన చెప్పారు.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం ద్వారా భారతదేశం వెలువల నెలకొల్పే నూనె శుద్ధి కర్మాగారాలు, నూనె పైపు లైన్లు, సమద్రపు లైనులు, పెట్రోకెమికల్ కర్మాగారాలు, ఎరువుల తదితర కర్మాగారాలకు సాంకేతిక, సలహా సేవలను, ఇతర యంత్రాలు పరికరాలను దుననుంచి స్కాంప్రాగెటీ తీసుకొస్తుందని శ్రీ భండారే అన్నారు.

హంతకునికి యావజ్జీవ శిక్ష

మహబూబ్ నగర్ డిసెంబరు 21: అప్పు తీర్చమని అడిగిన ఒక వ్యక్తిని దుడ్డుకర్రతో కొట్టి చంపిన నేరంపై పట్వారి వెంకటరెడ్డికి సెషన్స్ జడ్జి ఎస్. శ్రీ రామారావు జీవిత ఖైదు విధించారు.

వెంకటరెడ్డి ఆలంపురం తాలూకా లింగం వాయి గ్రామానికి పట్వారీ. కోనేరు గ్రామానికి చెందిన ఈశ్వరరెడ్డి వద్ద అతను కొంత సొమ్ము అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చమని ఒత్తిడి చేసినందున ఈశ్వరరెడ్డిని దుడ్డుకర్రతో కొట్టాడు. ఆ దెబ్బకు ఈశ్వరరెడ్డి ఆస్పత్రిలో మరణించాడు. (స్వ. వి)

దారికాచి మోటారు సైకిళ్లపై వచ్చేపోయేవారి దోపిడీ

(స్వకీయ విలేఖరి)

సిద్దిపేట, డిసెంబరు 21: ఇక్కడకు రెండు కి.లో మీటర్ల దూరంలోవున్న చక్కెర ఫాక్టరీ సమీపంలో అర్ధరాత్రి దారికాచి సుమారు రు. 3 వేల విలువగల సొత్తును ఒక ముఠా అపహరించినట్లు తెలిసింది.

రోడ్డుకు అడ్డంగా ఒక వస్త్రాన్ని కట్టి దారిపై వచ్చి పోయే వారిని దోచుకోవడం ఈ ముఠా అలవాటుగా తెలుస్తున్నది. ముఠాలో 11 మంది వరకు వున్నారని, అంతా 30—40 సంవత్సరాల మధ్య వయస్కులన్నట్లు చూసినవారు చెప్పారు.

బందారం సర్పంచ్ శ్రీ కేశవరెడ్డి, ఒక ఉపాధ్యాయుడు కలసి సైకిల్ మోటారుపై సిద్దిపేటకు వస్తుండగా ఈ ముఠా దోచుకున్నది.

అదేరోజున కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఆర్. జాన్ బాబు, ఎం. డి. పాషా దుద్దెడనుంచి సైకిల్‌మోటారుపై వస్తుండగా దోచుకున్నారు.

దుద్దెడనుంచి సైకిలు మోటారుపై సిద్దిపేట వస్తున్న శ్రీ బాలకృష్ణ రెడ్డిని దోచుకోవడమేకాకుండా, రోడ్డు ప్రక్కకు ఈడ్చి కొట్టినట్లు, కత్తులు చూపి బెదిరించినట్లు కూడా తెలిసింది.

వాచీలు, ఉంగరాలు, డబ్బు సమస్తం ఈ ముఠా దోచుకున్నారు.

ఈ సంగతి తెలియగానే సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వీరేశలింగం, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సత్యయ్య పోలీస్ సిబ్బందితో హుటాహుటి ఆ ప్రాంతానికి వెళ్లి పరిశోధించారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. (స్వ. వి.)

బాణంతో ప్రాణాలు తీసిన చెంచు అరెస్టు

ఆత్మకూరు, డిసెంబరు 21: భార్య శీలాన్ని శంకించి, అక్రమ సంబంధం వున్నదని అనుమానించి ఒక వ్యక్తిని హత్య చేసిన సంఘటన ఒకటి కొత్తపల్లిగూడెంలో జరిగింది. కొత్తపల్లిగూడెం ఇక్కడకు 10 కిలోమీటర్ల దూరంలో వుంది. ఇది చెంచుగూడెం. ఇక్కడ నివసించే లక్ష్మన్న అనే చెంచు భార్య శీలాన్ని శంకించాడు. ఆమెకు గుడ్డోడు అనే మరో చెంచువానితో అక్రమ సంబంధం వున్నదని అనుమానించాడు. వెంటనే విల్లు ఎక్కుపెట్టి గుడ్డోడిపై బాణం వేశాడు. గుడ్డోడు ప్రాణం వదిలాడు.

గ్రామాలకు దేశీయ వైద్య సౌకర్యాలు: రాజమల్లు సూచన

హైదరాబాద్, డిసెంబరు 21: భారతీయ వైద్యమైన హోమియోపతి, ఆయుర్వేదం వృద్ధి చేసే వైద్యులు వైద్య సౌకర్యం తక్కువగా వున్నటువంటి గ్రామీణ ప్రాంతాలలో సిరపడి అక్కడ ప్రజలకు వైద్య సేవ చేయాలని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు సోమవారం ఇక్కడ కోరారు. వారు కనుక అక్కడ స్థిర నివాసులే వారి మందులు ప్రజాదరణ పొందలేవన్నారు.

భారతీయ హోమియోపతి సంస్థ (గుడివాడ) ఇక్కడ ఏర్పాటు చేసిన హోమియో చికిత్సా కేంద్రానికి రాజమల్లు ప్రారంభోత్సవం చేశారు.

గుడివాడలోని ప్రభుత్వం హోమియో కళాశాల లెక్చరర్‌గా పని చేసిన డా: టి. శివరామ కృష్ణయ్య తయారు చేసిన హోమియో మందు బాగా పనిచేసే వక్తంలో ఈ కేంద్రం సర్వహక్కులు ప్రభుత్వం అన్ని విధాల సహకరించాలని ఆయన హామీ ఇచ్చారు.

ఈ అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మంత్రి శ్రీ చనమోలు వెంకట్రావు హోమియోపతి తయారు చేసిన డా: శివరామకృష్ణయ్య కృషిని ప్రశంసించారు.

కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.

భారత్‌కు 55 లక్షల టన్నుల రష్యా సూనె

న్యూఢిల్లీ, డిసెంబరు 21: 1977 లో ప్రారంభించి నాలుగు సంవత్సరాలలో భారత్‌కు 55 లక్షల టన్నుల ముడి నూనెను సరఫరా చేసే విషయాన్ని రష్యా పరిశీలించనుంది. 1977 లో 10 లక్షల టన్నులు, తరువాత మూడేండ్లలో దేనా 15 లక్షల టన్నుల నూనెను సరఫరా చేయడానికి రష్యా ప్రయత్నిస్తుంది.

1977 లో భారత్—రష్యాల మధ్య వాణిజ్యం గురించి సోమవారం ఇక్కడ ప్రారంభమైన చర్చలలో రష్యా విదేశీ వాణిజ్య రాష్ట్ర ఉపమంత్రి, రష్యన్ ప్రతినిధి వర్గం నాయకుడు అయిన శ్రీ బి. టి. గ్రిషిన్ ఈ విషయం సూచించారు.

సాంస్కృతిక వ్యవహారాలన్నిటికీ ఒకే మంత్రిత్వ శాఖ: రంగస్థల నటుల మహాసభలో ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21: సంగీతం, నాటకం వృత్తం మొదలైన సాంస్కృతిక వ్యవహారాన్నిటి నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వంలో ఒకే మంత్రిత్వ శాఖ క్రిందికి తెచ్చేందుకు తాము గట్టిగా ప్రయత్నించగలమని ఆర్థిక సహకార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటించారు.

గాంధీభవన్ ఆవరణలోని కన్నాంబ నగర్‌లో సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రంగస్థల నటుల మహాసభను ప్రారంభిస్తూ, ప్రస్తుతం వివిధ శాఖలు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను సమన్వయం పరచడం అవసరమనే అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు. ఈ శాఖల మంత్రులు అందరితోనూ తాము తొందరలోనే సంప్రతింపులు జరిపి, ఈ ప్రతిపాదన కార్యరూపం ధరించేటట్లు చూస్తామన్నారు.

భారతీయ నాట్యసంఘం అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ సభకు అధ్యక్షత వహించారు.

రంగస్థల నటుల సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటి ఉదాసీనత చూపడమే అర్థిక మంత్రి హామీ ఇచ్చారు. వారికి వృద్ధాప్య పింఛన్లు, గృహవసతి, ఇతర రాయితీలు ఆయన కోరారు. రంగస్థలం కొరత ఈ కళ అభివృద్ధికి ఒక ముఖ్య అవరోధంగా పుట్టడమన నాలుగవ వంతు భర్చుమాత్రం స్థానిక ప్రజలు భరించేట్టుగా ప్రభుత్వం రంగస్థలాల నిర్మాణానికి ఒక కార్యక్రమం చేపడితే, ఏదో రెండు మూడు చోట్ల నిజంగా ప్రజల్లో ఉత్సాహం నింపించలేదని మంత్రి అన్నారు. ఈ విషయంలో క

విద్యా విషయము

5వ తరగతి కామన్ పరీక్షకు మోడలు పేపర్లు జవాబులతో ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు, సైన్సు సోషల్ వెం. 6—60 7వ తరగతి అన్ని సబ్జక్టులకు SCERT మోడల్ పేపర్లు జవాబులతో గరపు. ఒక్కొక్క సబ్జక్టు రు 2—00 ఉపాధ్యాయులకు పర్తకులకు 50% కమీషన్. స్వస్తిక్ బుక్ డిపో, రాజమండ్రి—1.

రాజంపేటలో రు. 52 వేల రక్తచందనం పట్టివేత

రాజంపేట, డిసెంబరు 20: రాయచోటి ఫారెస్ట్ రేంజి ఆఫీసరు శ్రీ కె. రమేంద్రబాబు ఆధ్వర్యంలో కడపజిల్లా రాజంపేట తాలూకాలో పలుచోట్ల దాడిచేసి రు 52 వేల విలువచేసే 3వ్వర టన్నుల ఎర్రచందనం పట్టుకున్నారు.

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీస్

యొక్క మిడ్ డ్రా విజేతలకు అభినందనలు!

తేది 17 డిశంబరు 76 నాడు జరిగిన మిడ్ డ్రా ఫలితములు.

మొదటి బహుమతి: రు. 10,000 లోఖము లేక విజేతల యిష్టానుసారంగా ఈ బహుమతి మొత్తంనకు మించని మరియేదైన వస్తువు. ఒకటి(అన్ని సీరీస్‌లకు చేరి).
సి 101209.

రెండవ బహుమతి (5) రు, 1,000 లోఖము ప్రతి సీరీసునందు ఒకటి,
ఏ 156938 బి 237569 సి 177699 డి 280701 ఇ 206628

మూడవ బహుమతి (5) రూ. 500 లోఖము ప్రతి సీరీసులో ఒకటి
ఏ 278904 బి 117691 సి 200886 డి 152215 ఇ 179417

నాలుగవ బహుమతులు (15) రూ. 100 నగదు. ప్రతి సీరీసులో మూడు
ఏ 257450 బి 250196 సి 115921 డి 276378 ఇ 265177
ఏ 126775 బి 170519 సి 119733 డి 171516 ఇ 227366
ఏ 184057 బి 112999 సి 118407 డి 150838 ఇ 152287

పరువనటి మిడ్ డ్రా:— తేదీ 27, డిశంబరు 1976.
ప్రధాన డ్రా:— తేదీ 7, జనవరి 1977.

ASIAN

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, పులివెందుల

Roc. 166/0V/76. తేదీ: 17—12—76.

టెండరు నోటీసు - కాటేషన్లు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా వ్యవసాయమార్కెట్టు కమిటి, పులివెందుల మార్కెట్టుయార్డునందు నిర్మించు ఈ క్రిందకనపరచిన పనులకుగాను వాటికెదురుగా తెలియపరచిన మేరకు కావలసిన సామానులు సరఫరాచేయుటకు మరియు బిగించుటకు సీలువేసిన టెండర్ కొటేషన్లను కోరడమైనది. ఇందు విషయమై ఆసక్తిగలవారందరూ సదరు టెండరు కొటేషన్లను సీలువేసిన కవరులో సహాయ కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్టు కమిటి, పులివెందుల పేరిట తేదీ: 3—1—77 మధ్యాహ్నము 3 గం. ల లోపల చేరునటు పంపవలసినదిగా కోరడమైనది. సదరు కొటేషన్లను ఆమోదించుటకు లేదా తిరస్కరించుటకు ఎట్టి కారణములులేకయేయేయు అధికారము మార్కెటింగుడైరెక్టరు, హైదరాబాదువారు కలిగియుందురు.

క్రమ నం.	పని వివరము	కావలసిన సంఖ్య
1.	మార్కెట్టుయార్డునందుభాగమున ప్రవేశద్వారము నకుగాను (రెండు రెక్కలుగల) 18'.0" 5'.6" కొలతలు గల గేట్లను సరఫరా చేయుట.	2 నంబర్లు.

పై పనులకు సంబంధించిన వివరములు మరియు గేటు డిజైను మార్కెట్టు కమిటీ, కార్యాలయము, పులివెందుల పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) వి. పాపిరెడ్డి
అధ్యక్షుడు,
వ్యవసాయ క్రయవిక్రయముల మార్కెట్టు సంఘము,
పులివెందుల.

(సం) యన్. గుండయ్య పెట్టి
సహాయ కార్యదర్శి,
వ్యవసాయ క్రయ విక్రయముల మార్కెట్టు సంఘము,
పులివెందుల.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

1. నాయుడుపేట 66/33/11 కె. వి. సబ్ స్టేషన్, వెంకటగిరి 33/11 కె. వి. సబ్ స్టేషన్‌ల వద్ద 7.32 మీటరు (24'—0") పొడవుగల ఆర్. సి. సి. స్థంభములు తయారు చేయుటకై సీలు వేసిన టెండర్లు నిర్ణీత ఫారములో తేదీ 31—12—76నాడు మ: 3—00 గంటల వరకు యీ క్రింది పంతకము దారువిధి అందుకొనబడును. టెండర్లు అదేరోజున మ. 3.30 గం. లకు తెరువబడును.
2. నాయుడుపేట 66/33/11 కె. వి. సబ్ స్టేషన్ వద్ద 7.32 మీటర్ల (24'—0") పొడవుగల ఆర్. సి. సి. స్థంభములు తయారు చేయుటకై స్పెసిఫికేషన్ నెం. 7/76—77. పనియొక్క షుమారు విలువ రు. 14,000/—. చెల్లించవలసిన ధరావత్తు రు. 350/—.
2. వెంకటగిరి 33/11 కె. వి. సబ్ స్టేషన్ వద్ద 7.32 మీటర్ల (24'—0") పొడవుగల ఆర్. సి. సి. స్థంభములు తయారు చేయుటకై స్పెసిఫికేషన్ నెం. 8/76—77. పని షుమారు విలువ రు 13,500. చెల్లించవలసిన ధరావత్తు రు. 338/—
4. నిర్ణీత టెండరు షెడ్యూళ్ళు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీరు, ఆపరేషన్, నెల్లూరు, కోటమిట్టవారి కార్యాలయమునందు అమ్మకమునకు లభించును. ఒక్కొక్క స్పెసిఫికేషన్ ఖరీదు రు. 5.15.
ప్రతివానికి వేరువేరు స్పెసిఫికేషన్ కొనుగోలు చేయవలెను. ఒక్కొక్క టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పే ఆఫీసర్, హైదరాబాద్ వారిపేర్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియాలో నెల్లూరునందు చెల్లింపబడునట్లు చెల్లించవలెను
టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రింద మనియార్డరు అంగీకరింపబడవు.
5. స్పెసిఫికేషన్‌లు తేదీ 30—12—76 నాడు సా: 5.00 గం.లవరకు అమ్మబడును.
6. షరతులు మరియు వివరణలు టెండరు ఫారమునందు లభించ గలవు.

ఆర్. మనోహరరావు,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్.
ఆపరేషన్, నెల్లూరు.

LR. No. 3055/76-1

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు (ఆపరేషన్, రూరల్) విజయవాడ-1.

టెండరు నోటీసు నెం. 12/1976-77

క్రమ నం.	స్పెసిఫికేషను నెం.	పని పేరు	షుమారుగా కావలసినవరిసి మరియు సప్లై చేయు వలసిన కాలము.	టెండరుస్పెసిఫికేషను కొనే తేదీ, టైము.	చెల్లించవలసిన ఎర్నెస్టు మనీ డిపాజిట్టు.	టెండర్లువంపవలసిన తేదీ, టైము.	టెండర్ షెడ్యూలు ఖరీదు.
1.	13/76—77	దొనబండ క్వారీ నుండి విజయవాడ దగ్గర గుణదల పి. యస్.సి. పి. పోల్సు సెంటరుకు 10 మి. మీ. నుంచి 12 మి. మీ. హెచ్.బి.జి.మెటలు సప్లయి	1100 ఘ. మీ. 1.2.77నుంచి 30.6.77 వరకు	3.1.77నుంచి 19.1.77 వరకు ప్రతిరోజు ఉ. 10.30 నుంచిసా.5,00 గం. మధ్య.	టెండరు విలువలో 2½%	20.1.77 మధ్యాహ్నం 3.00 గంటల లోపల.	రు. 5.20
2.	14/76—77	దొనబండ క్వారీనుండి విజయవాడ దగ్గర గుణదల పళ్ళంపాడు సెంటరుకు 12 మి. మీ.నుంచి 13 మి. మీ. హెచ్. బి. జి. మెటలు సప్లయి.	1100 ఘ. మీ. 1.2.77 నుంచి 30.6.77 వరకు	3.1.77నుంచి 19.1.77 వరకు ప్రతిరోజు ఉ.10.30 నుంచిసా.5.00 గం. మధ్య	టెండరు విలువలో 2½%	20.1.77 మధ్యాహ్నం 3 00 గంటల లోపల	రు. 5.20

ప్రతి స్పెసిఫికేషను స్వయముగాగాని, పోస్టల్‌ద్వారాగాని తగిన రుసుముచెల్లించి ఈ ఆఫీసు నుండి పొందవచ్చును.

కె. వి. కుమార దత్తు,
డివిజనల్ ఎలక్ట్రికల్ యింజనీరు (ఆ. సి)
ఆపరేషన్, రూరల్, విజయవాడ—1.

LR. No. 3013

ఆకాశవాణి

మంగళవారం 21-12-76

హైదరాబాదు-ఎ

ఉ: 6—10 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు 6—55 నిజామాబాద్ జిల్లాసమాచార లేఖ 8—30 ఎస్.వి. గోవిందాచార్యులు: గానం.

మ: 11—45 ఉన్నత పాఠశాలలకు: జీవనజ్యోతి 9వ తరగతి విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర పాఠం 12—05 ప్రాథమిక పాఠశాలలకు: మీటాని నిర్మాణసరళత12.40 కార్మికుల కార్యక్రమం 1—20 పాడి—పంట 1—30 పనితావాణి

సా:5—15 కర్ణాటక సంగీతం6—25 గ్రామసీమలు డిస్ట్రీయా — నిరోధకచర్యలు పరిచయం 7—15 ఇల్లు—వాకిలి 8.00 మంచి రోజు లొచ్చాయి. నాటకం 8—45 తాత్కాలిక కుటుంబ సంక్షేమ పద్ధతులు— డా: కె. సత్యవతితో పరిచయం

హైదరాబాదు-బి

ఉ:9—05, రా.9—00 బసవరాజరాజగురుః గానం.

మ: 1—45, రా 8—25 వాద్యసంగీత 2—00 ఫిల్మిగానె 2—30 స్త్రీల కార్యక్రమం (హిందీ)

రా:8—05 డా: ఎల్. కె. పరీక్ హిందీ ప్రసంగం 8—35 సుగమసంగీత 9—30 నైరంగ్

యువవాణి

ఉ:7—05 కర్ణాటక సంగీతం7.50 రేడియో కళాశాల చిత్రసీమ 8—30 ఖిరత్ కలామ్ పాక్

సా:5—30 సాహిత్య పత్రికా కార్యక్రమం (ఉర్దూ) 6—10 హిందూస్థానీ సంగీతం 6—25 పాశ్చాత్య సంగీతం 7—05 రంగులతెర శ్రీ మాతా మందిర్ అసోసియేషన్ సభ్యులు సమర్పణ చిత్రసీమ, కొత్త వెలుగులు.

విజయవాడ

ఉ:6—15 భక్తిరంజని శ్రీ రామదాసు కీర్తనలు హనుమాన్ చాలీసా 7—45 ఒక్కొక్కమెట్టు— సమర్పణ ఎస్. వి. ఎస్. ప్రసాద్ 8—30 12—05 సీతామహాలక్ష్మి: వయోలిన్.

మ: 1—20 పసిడి—పంటలు 1—30 పనితావాణి మనలో చైతన్యానికి ఆవరోధాలు మూడ నమ్మకాలు: డా: పి. చిరంజీవినీకుమారి ప్రసంగం. చెట్టు చెప్పే పాఠాలు—వి.ఎస్. లక్ష్మీరావు ప్రసంగం

సా: 5—15, 6—30 యువవాణి 5—30 సంగీత శిక్షణ (దేశభక్తి గీతం) 7—15 పంటపీచులు 8—00 మంచి రోజులు వచ్చాయి— నాటకం, రచన: పాలా ప్రగడ సత్యనారాయణమూర్తి 8—30 అద్భుత ప్రతిభాశాలి బెల్లంకొండ రామారావు డి. శేషాద్రిశర్మ ప్రసంగం.

కడప

ఉ:6—10 భక్తిరంజని: శ్రీ ఆంజనేయ మహామృత్యుంజయం, రామదాసు కీర్తనలు 6.40 సుభాషితాలు జి. రామకృష్ణశాస్త్రి 7—30 కర్ణాటక సంగీతం దేవనూరు వెంకటస్వామి బృందం: నాదస్వరం 8—30 చిత్రమంజరి మ: 12 — 05 సంగీతామృతం తిరువెంగాడు పి.సుబ్రహ్మణ్యపిళ్లై: నాదస్వరం 1—00 చిత్రలహరి

సా: 5—45 చిత్రమాల ఆత్మబలంనుండి 6—05స్థానిక ప్రకటనలు 6—50 రాయలసీమ ధరలు వాతావరణం (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

రా: 8—00, 9—00 సంగీతోత్సవం

మద్రాసు-బి

మ: 1—30 తెలుగు కార్యక్రమం

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, డిసెంబరు 20: యూనిట్ ట్రస్ట్ యూనిట్ల అమ్మకం వెల డిసెంబర్ 21న రు. 10.75గా వుంటుంది. కొనుగోలు వెల రు. 10.40.

కాపిటల్ యూనిట్ల అమ్మకం వెల రు 120.20 గా, కొనుగోలు వెల 112.30గా వుంటుంది. అమ్మకాలు తాత్కాలికంగా ఆపేశారు.

రష్యా అసమ్మతివర్గ రచయిత విడుదల: చిలీ కమ్యూనిస్టునాయకునితో మార్పిడి

జ్యూరిచ్, డిసెంబరు 19: చిలీ కమ్యూనిస్టు నాయకుడు లూయీ కార్వాలన్, సోవియట్ అసమ్మతి వర్గ రచయిత వ్లాడిమిర్ బుకొవ్‌స్కీల మార్పిడి నిన్న ఇక్కడ క్లోజెన్ విమానాశ్రయం వద్ద జరిగినట్లు జ్యూరిచ్ పోలీసులు తెలియజేశారు.

అధికార సంబంధమైన ఒక కారులో శ్రీ కార్వాలన్‌ను ఆయన సతీమణిని సోవియట్ విమానం దగ్గరకు తీసుకుని వెళ్ళుచుండగా అధికార సంబంధమైన కారులో శ్రీబుకొవ్‌స్కీ విమానాశ్రయ భవనానికి కొనిరాబడ్డారు.

సోవియట్ అసమ్మతి వర్గీయునితోపాటు ఆయన తల్లి నీనాబుకొవ్‌స్కీ, ఆయనసోదరి ఒల్గాఇవనోవా, ఆమె కుమారుడు కూడా వున్నారు.

ఎట్టకేలకు స్వేచ్ఛ పొందినందుకు తమకు ఆనందంగా వుందని చేవివున్న విలేఖరుల బృందంలో బుకొవ్‌స్కీ చెప్పారు.

తమ విడుదల విషయం నిన్న ఉదయాన్నే తమకి తెలియచేయబడిందని శ్రీ బుకొవ్‌స్కీ తెలిపారు.

శ్రీ కార్వాలన్ వయసు 60 సంవత్సరాలు. శ్రీ కార్వాలన్‌తోపాటు ఆయన సతీమణి వున్నారు. నేడు సోవియట్ నాయకుడు లియోనిడ్ బ్రెజ్నేవ్ 70వ జన్మదినోత్సవం కార్యక్రమాలలో శ్రీ కార్వాలన్ గౌరవ అతిథిగా పాల్గొనగలరని తెలుస్తున్నది.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాద్‌లో

హైదరాబాదు, డిశంబరు 20 :—

వెండి కిలో

కొనుగోలు ధర	రు. 1165—00
అమ్మకపు ధర	1200—00
„ 10 గ్రాములు ధర	12—50

బంగారం తులం

కొనుగోలు ధర	రు. 632—00
అమ్మకపు ధర	రు. 638—00

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, డిసెంబరు 20: ఈ రోజు సాయంత్రం ధరలు ఇట్లా వున్నాయి:

స్టాండర్డ్ బంగారం(రెడి)	రూ. 557—00
వెండి (రెడి)	రూ. 1180—00
కలకత్తా—వెండి(రెడి)	రూ. 1170—00

నూనెగింజల మార్కెట్

బొంబాయిలో

ఆముదపు గింజలు— ఏప్రిల్	252—00
అవిశ గింజలు — ఏప్రిల్	263—50

హైదరాబాదులో

హైదరాబాద్, డిశంబర్ 20 : నూనె గింజల మార్కెట్టులో ఈ రోజు క్లోజింగ్ ధరలు ఇట్లా వున్నాయి::

ఆముదపుగింజలు 100కి. రు.	266—00
„ నూనె 10 కి. రు.	61—00
„ పిట్టా 70 కి. రు.	41—50
వేరుశనగ గింజలు 80 కి. రు.	300—00
„ నూనె 10 కి. రు.	75—00
„ పిట్టా 70 కి. రు.	100—00

'క్రికెట్' వ్యాఖ్యాత జర్నలిస్టు బెర్రి సర్వాధికారి మృతి

బొంబాయి, డిసెంబరు 20 : వెటరన్ స్పోర్ట్స్ జర్నలిస్టు 'క్రికెట్' వ్యాఖ్యానకర్తయైన బెర్రి శ్రీసర్వాధికారి ఆదివారంనాడు ఇక్కడ విషాద పరిస్థితులలో మృతి చెందారు. ఆయన వయసు 65 సంవత్సరాలు. ఆయనకు భార్య ఒక కుమార్తె కలరు.

క్రికెట్ క్రీడాభిమానులలో 'బెర్రి' పేరు వినని వారుండరనేది నిస్సందేహం. క్రికెట్ కామెంటరీ చెప్పేవారిలో ప్రపంచం మొత్తం మీద ఎక్కువ వేతనంతో కామెంటరీ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కింది. దక్షిణాఫ్రికా మినహా మిగతా అన్నిదేశాల పర్యటించారు. మొత్తం 140 క్రికెట్ టెస్టు మాచ్‌లకు కామెంటరీ ఇచ్చారు. ఆయన క్రికెట్ క్రీడ కాకుండా బిలియర్డ్ క్రీడలు, అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటులకు కూడా ప్రత్యక్ష వ్యాఖ్యానం చెప్పారు.

శ్రీసర్వాధికారి వ్రాసిన కొన్ని పుస్తకాలలో 'ఇండియాస్ క్రికెట్ అన్‌కిరీడ్' వరల్డ్ ఆఫ్ క్రికెట్' పుస్తకాలు పేర్కొనదగినవి.

ఆర్థికపరమైన ఒడిదుడుకులు, అనారోగ్యంతో విసిగి వేసారి ఆయన ఆత్మహత్య చేసుకున్నాడు. విలాసంగా డిపిన ఆయన జీవితం తుదకు ఈ విధంగా ముగియటం క్రీడాభిమానులందరి వివరించిన వలసిన విషయమే.

బొంబాయిలోని ఒక లాడీలో జరిగిన ఆయన మూడవ ఫ్లోర్‌లో మండి కింద కుకిపడి మరణించినట్లు లాడ్జీ వారు చెప్పిన దాన్నిబట్టి తెలుస్తుంది. చనిపోయిన నాటికి ఆయన జేబులో కాని, లాడ్జీ గదిలో కాని చిల్లిగవ్వయైన లేదు.

సర్వాధికారి శవాన్ని మూడు, నాలుగు రోజుల పాటు శవపేటికలో ఉంచుతారు. అప్పటికీ ఎవరైన తీసుకువెళ్లనిచో మరో ఐదు రోజులుంచుతామని పోలీసులు చెప్పారు.

హైదరాబాద్ టీముకు నేషనల్ బ్రిడ్జి ట్రాఫీ

బొంబాయి, డిసెంబరు 20: ఇక్కడ జరిగిన నేషనల్ బ్రిడ్జి టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ బ్రిడ్జి అసోసియేషన్ (హైదరాబాద్ జట్టు, గత ఏడేళ్లైన భవానీపూర్ (కలకత్తా) జట్టును వోడించి ట్రాఫీని తిరిగి కైవసం చేసుకుంది. హైదరాబాద్ జట్టు 156 పాయింట్లు రాగా భవానీపూర్‌కు 98 పాయింట్లు వచ్చాయి. హైదరాబాద్ జట్టులో ఎన్. ఎం. బాద్రి, బి. ఎస్. మళగి, మిరాజ్ ఉల్‌హసన్, మస్తఫా హుసేన్, కె. వి. కృష్ణవర్మా, ఆశోక్ కుంకర్ణి పాల్గొన్నారు.

మహిళల విభాగంలో మహారాష్ట్రకు చెందిన శ్రీమతి కనెక్‌కర్ జట్టు, శ్రీమతి సేల్నా (మహారాష్ట్ర) జట్టును వోడించి నెగాటివా ట్రాఫీ గెలుచుకుంది. ఇరు జట్లకు చెరి 77 పాయింట్లు వచ్చాయి.

బాలికను అపహరించి వివాహం చేసుకొన్న యువకునికి ఏడాది కఠినశిక్ష

రామచంద్రపురం, డిశంబరు 19 : ఎస్. భద్రబాలి అనే 15 ఏండ్ల బాలికను అపహరించి ఆమె తల్లిదండ్రులకు తెలియకుండా, వారి సమ్మతి పొందకుండా పెళ్లి చేసుకున్నందుకు బి. పాండురంగారావు అనే 22 సంవత్సరాల యువకుడు గల విద్యార్థికి రామచంద్రపురం అసిస్టెంటు సెషన్స్ జడ్జి శ్రీ ఎం. శ్రీరాములు ఆ నేరానికి క్రుద్ధుడై ఆరుగల శిక్షాన్యాయ 366వ సెక్షను క్రింద ఒక సంవత్సరం కఠిన జైలు శిక్ష విధించారు.

పాండురంగారావు యీ నేరం చేయటంలో తోడ్పడిన మరో అర్హుడని నిర్ధారించి అసిస్టెంటు సెషన్స్ జడ్జి విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ఇట్లా ఉన్నది: బి. పాండురంగారావు, ఆయన మిత్రులు ఆరుగురూ 76 జనవరి 31న రాజమండ్రికి చెందిన ఎస్. భద్రబాలిని ఆమె తల్లిదండ్రుల వద్ద నుంచి అపహరించారు. బలవంతంగా టాక్సీలో తీసుకుపోయి మరునాడు పాండురంగారావుకు ఆమెకు వివాహం జరిపారు. వారిద్దరిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో యీ పెండ్లి జరిపించారు అని ప్రాసిక్యూషన్ కథనం.

స్కూలు రికార్డుల ద్వారా బాలిక వయస్సు 15 సంవత్సరాలని నిర్ధారణ జరిగింది.

పాండురంగారావు నేరం చేసినట్లు ఆ సిస్టెంటు సెషన్స్ జడ్జి క్రుద్ధులయినారు. మిగిలిన ఆరుగురూ నిర్దోషులని తీర్పు యిచ్చారు. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గురుదాసారావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. నిందితుల తరపున శ్రీ కె. వి. విశ్వేశ్వరరావు, శ్రీ వి. ఎస్. చయనులు, శ్రీ టి. సత్యనారాయణరెడ్డి వాదించారు. [వ్యా.వి]

జెరూసలెం, డిసెంబరు 20: ముగ్గురు మంత్రులతో ప్రధాన మంత్రి శ్రీ యిజాక్ రాబిన్ బర్డర్ వేశారు. వెంటనే లికుడ్ ప్రతిపక్షం విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదనకు వోట్ : నిచ్చింది. : ది నెగ్గితే ఆ యన ప్రభుత్వం పడిపోవచ్చు.

బర్డర్ అలుపన ముగ్గురు జాతీయ మత పక్షానికి చెందినవారు. ఆ పార్టీలో కార్మిక పక్షం విశ్రమ ప్రభుత్వం సాగిస్తూ వచ్చింది. రాబిన్ కార్మిక పక్షనాయకుడు.

మంగళవారం నాడు ఈ రీతా సంచర్చకు వస్తుంది, దానిని తాము సమర్థిస్తామని మత పక్షం ప్రకటించింది. 120 మంది సభ్యులలో 57 స్థానాలు కార్మిక పక్షానివి.

అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

గుంటూరు, డిసెంబరు 19: ఇక్కడ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అంతర్‌జిల్లా బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పురుషుల విభాగములో కృష్ణా— గుంటూరును 88—56 పాయింట్లతోను, స్త్రీల విభాగంలో గుంటూరు— అనంతపురంను 89—5 పాయింట్లతోను వోడించి సెమి ఫైనల్సుకు చేరుకున్నారు.

కృష్ణా—గుంటూరు పోటీలో కృష్ణా జట్టుకు చెందిన రాష్ట్ర ఆటగాళ్లు సోమయ్య, మదన్ మోహన్, రాజు, రామచంద్రరావు, గుంటూరు జట్టుకు చెందిన రాష్ట్ర ఆటగాళ్లు శ్రీ కిరణ్ శంకర్, రాజశేఖర్ ఉత్తమ నైపుణ్యాన్ని కనపరిచారు.

పురుషుల విభాగంలో విశాఖపట్నం—తూర్పు గోదావరిని 66—56, హైదరాబాద్—ఎ—పశ్చిమగోదావరిని 84—16, హైదరాబాద్—బి— విశాఖను 101—43 పాయింట్లతోను, స్త్రీల విభాగంలో హైదరాబాద్ ప్రకాశంను 89—11 పాయింట్లతోను వోడించి సెమి ఫైనల్స్‌కు చేరుకున్నారు.

శ్రీ పి. వి. ఎస్. ధన్ అధ్యక్షుడుగా, వర్గశ్రీ కె. వెంకటేశ్వరరావు, పి. వి.కోటేశ్వరరావు, గారపనేని వెంకటేశ్వర్లు, తుమ్మల పాంబశివరావు, గడియారం రాధాకృష్ణమూర్తి మొదలైన వారు సభ్యులుగా ఏర్పడిన నిర్వాహక సంఘం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఈపోటీలో పదువాలుగుజిల్లాలజట్లు పాల్గొని ఆశేష జనాన్ని ఆకర్షించుచున్నవి. శ్రీ పి. వి. ఎస్. వెంకటేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

మద్రాసు, డిశంబరు 19 : పిజిపి ఎస్కీ పోటీల సెక్యూరిటీ పోలీసులో కానిస్టేబుల్ నింపే కానరలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని పోలీసు కమీషనరు శ్రీ కె. తంగామణి తెలియజేశారు.

నేరస్తుడిని పట్టుకోటానికి కృషి జరుగుతున్నది.

నేషనల్ లాన్ టెన్నిస్‌లో సుసాన్ దాన్ పై నిరుపమ విజయం

బొంబాయి, డిశంబరు 20 : ఇక్కడ జరిగిన నేషనల్ లాన్‌టెన్నిస్ పోటీలో సుసాన్ సింగిల్స్ ఫైనల్‌లో ప్రపంచ నిరుపమన్ కప్, సుసాన్‌దాన్ పై ప్రతీకారం తీర్చుకొంది. నిరుపమ హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఆరిండియా హార్డ్ కోర్టు టెన్నిస్‌లో పరాజయం పొందిన విషయం విదితమే. నిరుపమ ప్రతిభానంతరంగా ఆడి 6—4, 6—3 లో సుసాన్ దాన్‌ను ముఖాముఖిగా వోడించింది.

నిరుపమ మన్‌కిడ్, ఉదయ కుమారి జతగా ఆడి సుసాన్ దాన్, జిరన్ జేడినిపై డించి, 'డబుల్స్ పైటిల్ కూడా గెలుచుకొన్నారు. స్కోరు1—3 వున్నపుడు, సుసాన్, కిరన్‌లు ప్రత్యర్థులకు 'వాక్ వోవర్' ఇచ్చారు.

18 ఏండ్ల లోపు బాలురసింగిల్స్‌లో నందన్ బాల్ 6—4, 6—2తో హనుమాన్ సింగ్‌పై గెలుపొందాడు. డబుల్స్‌లో శంకర్, రమేష్ కృష్ణన్ 6—3,7—6తో నందన్ బాల్, చేతన్ దేశాయ్‌పై విజయం సాధించారు.

కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి పత్రికలు, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

వూరు	జిల్లా
నూర్యాపేట	నల్గొండ
వార్కెట్‌పల్లి	„
తుంగతుర్తి	„
జాగిపేట	మెదక్

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

శ్రీనివాసక శ్రీనివాస ఫైనాన్స్ కార్పొరేషన్, పులివెందుల. 20వ (డా: 16.12.76. నెం. 26 పి. కేశవరెడ్డి, S/o చిన్నపరెడ్డి:—బిదినంచెర్ల. నెం. 1031. వై. వెంకట మహేశ్వరరెడ్డి,S/o రుద్రారెడ్డి,నంద్యాలపల్లె. నెం. 1488. పోతిరెడ్డి రామిరెడ్డి, కామనముద్రం. నెం. 364. భన్యపల్లె. వెంకట నారాయణరెడ్డి, కాంబల్లె.

ప్రకటన

శేఖర్ ఫైనాన్స్ కార్పొరేషన్. 52వ (డా. 1.12.76. మొదటి ప్రైజు:నెం.765ఎస్. పెద్దనాగిరెడ్డి రు.600. రెండవ ప్రైజు నెం. 718. ఆర్. రత్నమ్మ: రూ. 400.

సూపర్ విశాల్ 4 బ్యాండ్

ఆల్ వరల్డ్ టూన్‌సిస్టర్, సరికొత్తనమూనాలో,శక్తివంతమైన రిసెప్షన్‌తో రు. 125 లకే వస్తుంది. ప్రతి ఊరికి పోస్టు ద్వారా పంపవచ్చు. ప్రతిస్టాక్‌తో కొత్త యేడాది డైరీ ఉచితం. నేడే ఆర్డరు పంపండి.

VISHAL ENTERPRISES
11/286, Geeta Colony,
Delhi-110031.

అన్ని ప్రాంతాలకు యేజెంట్లు కావాలి. ఇంగ్లీషు హిందీలో మాత్రమే వ్రాయండి.

నేటినుండి రోజూ 2 ఆటలు:
మ. 3.30 & సా. 6.30 గం. లకు.
ప్రతి ఆదివారం ఉదయం 10.30 గం.లకు
ప్రత్యేక ఆట గలదు.
మీరు ఇదివరదెన్నడు తిలకించని ఆసక్తికరమైన అంశములు ప్రవేశపెట్టబడుతున్నవి.

గ్రేట్ ఓరియంటల్ సర్కస్
పెరేడ్‌గ్రౌండ్-సికింద్రాబాద్
ఫోన్: 77545.

"హా" చిత్రంలో గం పైగర్ బోటీ యొక్క టైర్‌డెవిల్, జ్యువల్ స్ప్రింగ్‌బోర్డ్ జంటములు. జేక్‌బుష్ గుర్రస్వారీ. సుందరాంగనల ట్రాపీజ్ విన్యాసాలు, స్త్రీదారుల భుజములపై నువండస్ టైర్ బాలన్సింగ్ వగైరా, వగైరా. దయచేసి గమనించండి. సికింద్రాబాద్‌నందు కొన్ని రోజులమాత్రమే ప్రదర్శింపబడును. అటుపై అనంతరం అన్ని ముఖ్యమార్గాలు బస్ సౌకర్యములు గలవు.

వేలము ప్రకటన

సిమ్మాచలం పాన్‌బ్రోకర్, జజాలపేట, పత్రికాలు. లైసెన్స్ నెం: 2/69. పేర పట్టబడ్డ వాయిదాపాయిన కుదువనగలను 15—12—76 న తేదీన ఉదయం 11 గంటలనుండి బహిరంగముగా వేలం వేయు జరుగును (ప్రకటించాము. కాని జరిగియేలను కొన్ని కారణములవల్ల 17—1—77 తేదీకి వాయిదాపడినది.

గమనిక:— అక్టు 24/1976 తాత్కాలిక ఋణసహాయ చట్టము నమసరించి మీలో ఎవరికైనను డబ్బు చెల్లించవలెనని తగు నిదర్శనములతో యేలముతేదీలోపల చూపినచో పట్టబడ్డబులు వేలమునుండి మినహాయించబడును.

నటకల (రీరాములు చెట్టి,
ప్రభుత్వము అనుమతించిన వేలందారు,
నెం.12—6—144,బజారువీధి, చిత్తూరు.

ధర్మవరం మునిసిపాలిటీ

Roc. No. 4198/76c2

టెండరు నోటీసు

ధర్మవరం మునిసిపాలిటి ట్రాక్టరు ఏ. పి. ఏ. 5158 మరియు ట్రైలరు A. P. W. 1214 గల వాటిని రిపేర్లు చేయుటకు, రంగువేయుట మరియు టెండరు ఫారములో కనపరచిన సామానులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు తేదీ: 10.1.77 సాయంత్రము 4.00 గంటల వరకు ధర్మవరం మునిసిపల్ అండ్ స్పెషలాఫీసరుగారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైనటెండరు దార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరుదార్లు ధరావత్తు రు. 150 మునిసిపల్ ఖజానాలో చెల్లించి రసీదు టెండరుతో జతపరచవలయును. టెండరు షెడ్యూలు, 9.1.77 న తేదీవరకు రు. 2 మునిసిపల్ ఖజానాలో చెల్లించి ఆఫీసు పనివేయుకాలములో టెండరు ఫారములను మరియు యితర విషయములను తెలిసికొనవచ్చును.

ట్రాక్టరుపేరు:— జటారు ట్రాక్టరు.

(సం) వీ. సాంబశివరావు,
కమీషనరు & స్పెషలాఫీసరు.

బహిరంగ వేలం

కాలపరిమితి గడచినప్పటికీ విడిపించవిడ్డలు:
యం. కృష్ణమూర్తి పిన్ బ్రోకర్ 9

గోవా అంతటా 15వ స్వాతంత్ర్య ఉత్సవాలు

పనాజీ, డిసెంబరు 20. పోర్చుగీసు పాలనుంచి విముక్తి పొందిన గోవా, దయ్యు, డమన్‌లలో ఆదివారంనాడు 15 వ వార్షిక విమోచన ఉత్సవాలు జరుపబడ్డాయి.

ముఖ్యమంత్రి శ్రీమతి శశికళ కాకోడ్కర్ జాతీయ పతాకం ఎగురవేసి పరేడ్, ఎన్. సి. సి. దళాలు తిలకించారు. పైన్కి వందనం స్వీకరించారు. 963 మందికి ఇండ్ల స్థలాలు, భూముల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీమతి కకోడ్కర్ మాట్లాడుతూ 15 ఏండ్ల క్రితం స్వాతంత్ర్యయోధులు గావించిన సాటిలేని త్యాగాల వలనే గోవా తిరిగి మాతృభూమి అంతర్భాగమయిందని చెప్పారు. 20 సూత్రాల కార్యక్రమం క్రింద తీసుకున్న చర్యలను పేర్కొన్నారు. నేటి సమస్యలు చికాకుపరుస్తున్నప్పటికీ స్వయంకృషి, ఆత్మ విశ్వాసంతో వాటిని పరిష్కరించుకుని లక్ష్యం సాధించవచ్చని నూరి చారు. దేశ్యేవానికే భూమి అనే శాసనాన్ని కోర్టు అధికారానికి లెబువలుంచవలసిందిగా తాము కేంద్రానికి సూచించామన్నారు.

నౌకాబల విమానాలు హాండవి నదిపై సాహస ప్రదర్శనలు గావించాయి. స్వాతంత్ర్య జ్యోతి'ని ధరించిన ప్రదర్శనలు మార్మగోవా నుంచి పనాజీకి పూరేగింపుగా వచ్చారు. చరిత్రాత్మకమయిన అల్ హియా మైదాన్‌లో మార్మగోవా పురపాలక అధ్యక్షులు స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు. సరిగా 30 ఏండ్ల క్రితం అక్కడ గోవా స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమయింది.

శాస్త్రి గవర్నరు శ్రీ వి. కె. బెవర్లీ, శ్రీమతి బెవర్లీ అతిథులకు విందు ఏర్పాటు చేశారు.

జెడ్డా, డిసెంబరు 20: ప్రపంచ ఖ్యాతి గాంచిన బంగ్లాదేశీయుడు గోగియా పాషా భౌతికకాయానికి 19 వ తేదీన ఇక్కడ వేదోక్తంగా అంత్యక్రియలు జరిగాయి. ఆయన కొద్దిరోజుల వ్యాధిగ్రస్తులై 18 వ తేదీన చనిపోయారు. వయస్సు 66 ఏండ్లు.

ఇంచుమించు అన్ని పాశ్చాత్యదేశాలలోను ఆయన ప్రదర్శనలు ఇచ్చారు. ఆ పేదరజూన్ లోయలో ప్రశాంతజీవనం గడుపుతూ వచ్చారు.

నగర గృహవసతి అభివృద్ధి సంస్థ అధిపతి

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి

"పేరు గుర్తులేదు కాని ఒక ఆఫ్రికా దేశం అధ్యక్షుడి భార్యని ప్రధాన మంత్రి 'టీ'కిపిల్చారు. నమస్కారమన్నారు. 'అవిడకి ఇంగ్లీషురాదు, ఫ్రెంచిమాత్రమే. అయినా నేను అనువాదం చేసిపెడతాను'— అన్నారు. అంతకన్నా గౌరవం ఏమి ఉంటుందని వెళ్లాను. అన్నారు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి ఈ విశేషితో, ఆంధ్ర పత్రిక కార్యాలయానికి వచ్చినప్పుడు. ఆమె ఇంగ్లీషు, తెలుగు ధారాళంగా మాట్లాడుతారు. ఉర్దూ బాగా వచ్చునని తెలుస్తుంది. ఫ్రెంచి బాగా అర్థం అవుతుంది. కాని మాట్లాడే ధైర్యంలేదని ఆమె అన్నారు. అధునిక— సాంప్రదాయ పద్ధతులని కలిపి అలంకరణ చేసుకున్న శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి సికింద్రాబాదు మేయర్‌గా అందరికీ సుపరిచితులే. ఆ పదవిలో ఉండి మంచిపేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆమె "హౌజ్" లేక హౌసింగ్ ఎండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నగర, గృహవసతి అభివృద్ధి సంస్థ)కి అధికారిణి పనిచేస్తున్నారు.

నరూర్‌నగర్, ఇందిరా వనస్థలిపురం మొదలయిన కాలనీల అభివృద్ధికి చాలా ప్రచారమే వచ్చింది. దీనంతటికీ ఆమె చురుకుతనమే కారణం అంటే అతిశయోక్తి కాదనిపిస్తుంది.

"నిజం చెప్పాలంటే మాకు వచ్చే ప్రోత్సాహం అధికంగా ప్రధానమంత్రి, సంజయ్‌గాంధీలవే అనవచ్చు! డబ్బు చాలా వరకు మా ప్రయత్నాలతోనే సేకరించుకున్నాము. రు. 80 లక్షలు ఏ లాగో వచ్చాయి! ఇంకా చాలా రావాలి . . . ." అన్నారు ఆమె. "ఇక్కడ మాతో బాగా సహకరించినవారు శ్రీ వి. పి. రామారావు గారు. మొత్తం స్కీములు కొన్నివందల ఎకరాల వైశాల్యం కలవి. ప్రస్తుతం 170 స్థలాలు అమ్మాము. వీటికి 300 దరఖాస్తులు వచ్చాయి, లాటరీ వేసి అమ్మాము!"

— ఊరి బయటగాఉండే కాలనీలలో చదరపు మీటరుకి అధికంగా పుచ్చుకుంటున్నారేమిటన్న ఆరోపణ ఉన్నదని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అంగీకరించారు కాని అభివృద్ధిని దృష్టిలోకి తీసుకుంటే ఇది ఎక్కువ కాదన్నారు.

"మలక్‌పేట, రామచంద్రాపురం, నాచారం, జీడిమెట్ల ప్రాంతాలలోకూడా కాలనీలని అభివృద్ధి చెయ్యటానికి స్కీమ్‌లు ఉన్నాయి. పని జరుగుతోంది!" అని శ్రీమతి రెడ్డి చెప్పారు.

— స్థలాలు ఎక్కడ ఉన్నాయి, అన్న గాంధి ఆశ్చర్యపోయారు. ఢిల్లీలో రు. 18000 ఖర్చు చేస్తున్నారు! ఒక్కొక్క ఇంటికి రెండు గదులు, ఒక పాయిఖానా, ఒక స్నానాల గది ఉంటాయి. వీటిని కట్టడంలో ఇళ్లు తీసుకునే వాళ్లు పాలు గొనటానికి అవకాశ ఏర్పాటుచేశాము. దీనివలన శ్రద్ధ ఎక్కువగానూఉంటుంది. ఖర్చు తగ్గుతుంది! రెండు అంతస్తులకి తగిన పునాదులు వేయిస్తున్నాము.

"వీరవారి గృహాలు ఉండేచోట్ల కుటీర పరిశ్రమలకి ప్రోత్సాహం ఇచ్చి, ఆ పరిశ్రమల ఉత్పత్తి సూపర్‌బజార్‌లుకొనేట్లు చెయ్యటం ద్వారా రెండు మూడు సమస్యలు పరిష్కారం అవుతాయి" అని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి వివరించారు.

కేరళలో శ్రీ బెల్లింగర్ ఆనే ఆర్కిటెక్ ఉన్నారు. ఆయన ఎంతో చవకగా ఇళ్లు కట్టించి ఇస్తున్నారు. యూనవర్‌గూడాలో ఒకచోట ఆయన సహాయాన్ని పొందటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి— అని కూడా ఆమె చెప్పారు. అయిదు సంవత్సరాలలో రు. 10 కోట్లు కర్చు చెయ్యాలన్న పథకాలు ఉన్నాయిట.

శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి మాట్లాడుతున్నప్పుడు పార్కులు, అందమయిన పరిసరాలు ఆమె దృష్టి లో ఎంతముఖ్యమో తెలుస్తుంది. న్యూఢిల్లీ, బెంగుళూరులో పరిస్థితులని ఆమె జాగ్రత్తగా పరిశీలించి వాటిని తగినట్టుగా ఇక్కడి పథకాలలో అంశాలకింద వాడుకోవటానికి "హుడా" ద్వారా ప్రయత్నిస్తున్నట్లు గ్రహించవచ్చు.

కొన్ని వివరాలు: హుడా అప్పు (బీదవారి గృహాలకి) రు. 1000 ఉంటుంది. . . . బాంకులు రు. 4000 దాకా ఇవ్వవచ్చు. నెలకి రు. 30 చొప్పున వట్టుకుంటారు. ఇళ్లని ఎలాగ శుభ్రంగా ఉంచాలోకూడా హుడాకి చెందిన పనితా ప్రతినిధులు నేర్పుతారు. . . .

"నగరాలు అందంగా ఉండటానికి పార్కులు అవసరం అన్న ప్రచారం ఇంకా బాగా జరగాలి!" అని మరీ మరీ చెప్పారు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి.

ఆంధ్రపత్రిక ప్రతినిధి

సమాచారం ఎలాగ తెలుస్తుంది మీకు? అన్న ప్రశ్నకి ఆమె:

"వీటిని కనుక్కునేందుకని ప్రత్యేకంగా 'టాస్క్‌ఫోర్స్' ఒకదానిని నడుపుతున్నాము! వాళ్ల వివరాలు తెలుసుకుని రిపోర్ట్‌చేస్తూ ఉంటారు!" అన్నారు.

మురికివాడల నిర్మూలన, బీదలకి ఇళ్లు కట్టించి ఇవ్వటం "హుడా" సంస్థ చేస్తున్న మరొక పని.

"ఒక ఇల్లు రు. 5000 కి కట్టి ఇస్తున్నామని తెలుసుకుని శ్రీ సంజయ్

వరంగల్లులో వైభవంగా గ్రంథాలయ వారోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, డిసెంబరు 20: వరంగల్లు జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలు, జిల్లా గ్రంథాలయసంస్థ ఆధ్వర్యాన పనుమకొండలోని కేంద్ర గ్రంథాలయంలోనూ, 14 శాఖా గ్రంథాలయాలలోను విస్తృత కార్యక్రమం ప్రకారం నిర్వహించబడినవి.

మొదటిరోజు సభకు ప్రముఖ న్యాయవాది శ్రీ కాళోజి రామేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో స్వాగతోపన్యాసంచేస్తూ శ్రీ బదనసుదేవరెడ్డి— "5000 జనాభా ఉన్న ప్రతిగ్రామంలో గ్రంథాలయాలు, తెరవబడ్డ ప్రయత్నంతో ముందుకు సాగుతున్నప్పటికీ, 14 గల మాత్రమే తెరవగలుగటానికీ, కేంద్ర గ్రంథాలయానికీ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయానికీ పరిపడేంత స్థలాన్ని విరాళంగా పొంద కంటమేర భవనం నిర్మించుకొనగలటానికీ పరిమిత ఆదాయం, పరిమిత ప్రభుత్వ సహాయం కారణాలనీ, కంపౌండుగోడతో సహా విస్తృత శాఖల్యములుగల సమగ్రభవనం నిర్మాణం కోసం ప్రభుత్వం వారి ఆర్థిక సహాయం కోసం కన్నేళ్లుగా చేస్తున్నప్పటికీ ఫలితం కావలసి ఉన్నదన్నారు.

కాకతీయ విశ్వవిద్యాలయోపాధ్యాయులు డా. కె. వెంకట్రామయ్య ఉత్సవాలను ప్రారంభించారు. "కాకతీయ విశ్వవిద్యాలయంలో 10 లక్షల రూపాయిల విలువచేసే గ్రంథాలున్నాయనీ, వచ్చే రెండు మూడు సంవత్సరాలలో మేనేజిమెంటుకోర్సు, బయోసైన్సు, బిహేవియర్ సైన్సు, కంప్యూటర్‌సైన్సు కోర్సులు విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

"విద్యాబడ్జెటు నుండి గ్రంథాలయాలకు కేటాయించి, గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు నెలకొల్పవలసి, గ్రంథాలయ భవనాల నిర్మాణానికి, గ్రంథాలయానికు సభ్యత్వం విధిగా విద్యార్థులను విడుదల చేయాలన్నారు, సభాధ్యక్షులు శ్రీ కాళోజీ రామేశ్వరరావు.

పనుమకొండ వివిధ— మహేంద్ర కవుర్ అనువారు సంస్థకు రు. 1045 విలువ రిఫరెన్సు గ్రంథాలను విరాళంగ ఇచ్చినందుకు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ పి. జనార్దనరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు ప్రకటించారు.

ఈ సప్తాహంలో వరసగా హైదరాబాదుకు చెందిన శివరాం పార్టీచే పల్లాటియుద్ధం, బుర్రకథ, శ్రీ ఎ. సురేందర్ న్యాయ విశ్లేషణ శ్రీ సోర్వారం జగన్నాథం అధ్యక్షులుగా 'విద్యార్థి కవి సమ్మేళనం', శ్రీ కె. చిరంజీవి రావు అధ్యక్షతన, శ్రీ పి. జనార్దన్‌రెడ్డి స్వాగతించగా, డా. కేశవరపు రామకోటిశాస్త్రి, డా. సుబ్రహ్మణ్యాచార్యులుగార్లచే "శుద్ధతత్వం" అను అంశంపై ప్రసంగం, "గ్రంథాలయాలు గాని ప్రాముఖ్యత" అంశంపై జానియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ, మసి లాంటిదము, నిర్వహించబడి అఖరి రోజున విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వెంకటాచార్య, ఇండియన్ నేషనల్ బ్యాంకు మేనేజర్ శ్రీ కె. కె. రామానుజాచార్య, శ్రీ ఎన్. లక్ష్మణమూర్తి, శ్రీ డి. సోమేశ్వరరావుగార్ల ఉపన్యాసాలు— ఉద్బోధనాలు జరిగినవి. శ్రీ వి. సుదేవరెడ్డి అధ్యక్షత, శ్రీ పి. జనార్దన్‌రెడ్డి స్వాగతము, శ్రీ చంద్రమౌళి వందనంతో కార్యక్రమాలు ముగిసినవి.

వాసవీ గ్రంథాలయం

వరంగల్లు వైశ్య విద్యార్థుల— యువకుల చొరవతో ప్రారంభింపబడి, వందలాది వదాన్యపాటక పోషకులచే ఎదిగి, ప్రస్తుత కార్యదర్శి శ్రీ వోముల జ్వాలా వరసింహారావుగారి కృషితో గత రెండు సంవత్సరాలలో రు. 37,000 లను శాశ్వత సభ్యత్వంగా అభ్యర్థించుకొన్న, "వాసవీ గ్రంథాలయం" స్వంత భవనంలో, విస్తృత సాహితీ కార్యక్రమాలతో జాతీయ గ్రంథాలయ సప్తాహం జరుపుకున్నది.

ఈ గ్రంథాలయం నిర్వహించిన సభల్లో ఆంధ్ర గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం, సాహిత్య ఆకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు, కలెక్టర్ సతీమణి శ్రీమతి నందితారే, గ్రంథాలయంలో మహిళా విభాగాన్ని ప్రారంభించటం ముఖ్యవిశేషాలు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

కిరోసిన్-ఎల్ డి ఓ డీలర్‌షిప్‌కు నోటీసు

1. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ [మార్కెటింగ్ డివిజన్] ఈ క్రింది ప్రదేశములో కిరోసిన్ / ఎల్. డి. ఓ. డీలరును నియమించుటకు ఉద్దేశించినది.

వరంగల్
(ఆంధ్రప్రదేశ్)

2. అర్హత : ఈ క్రింది దరఖాస్తుదారుల నుండి ఎన్నిక జరుగుతుంది.
   [i] సెయ్యాలు కుంములు / తెగలు మాత్రం
   [ii] నిరుద్యోగులై నవారు
   [iii] ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములకు చెందినవారై ఉండవలెను.
   [iv] ఈ క్రింద దరఖాస్తులు స్వీకరించుటకు నిర్ణయించిన తేదీనాటికి 25 సంవత్సరములు లోపు వయసు ఉండవలెను.
   [v] హైస్కూలు లేక సమాన పరీక్షను ఉత్తీర్ణులై ఉండవలెను.
3. దరఖాస్తులను సాధారణ భాగితములపై వ్రాసి, అభ్యర్థి అర్హతలను పై రెండవ పేరాలో తెలిపిన క్రమంగా పూర్తి వివరములనిస్తూ దాఖలు చేయవలెను. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు నిరాకరించబడును. దరఖాస్తులను యీ క్రింది అడ్రసుకు పంపవలెను.

ది డిస్ట్రిక్ట్ మేనేజర్
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్
[మార్కెటింగ్ డివిజన్]
126, సరోజినిదేవిరోడ్, సికింద్రాబాద్-500003.

క్రమంగా భర్తీ చేసిన దరఖాస్తులు పై అడ్రసుకు 3—1—1977 తేదీలోగా చేరవలెను. ఆ తేదీకి తరువాత చేరే దరఖాస్తులు నిరాకరించబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భారీ నీటివనరుల శాఖ

నాగార్జునసాగరు ప్రాజెక్టు, కుడికాలువ, నాగార్జునసాగరు పోస్టు
డివిజను నెం. 1 విద్యుత్ క్యూటేస్ ఇంజనీరువారి కార్యాలయము

టెండరు నోటీసు నెం. 8/76-77 తేది 15-12-76

డిపార్టుమెంటువారు పన్నులు చేసిన టెండరు షెడ్యూళ్లకు అనుగుణంగా సవరించి టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

యీ దిగువ పేర్కొనబడిన కె. టు. కాంట్రాక్టర్లు పనులు జరగాలి, నీరు అందించే టెండర్లు, క్రింద నుదహరించిన పనులకు ఎక్కువగా మార్కెటేసిన విధముగా, నాగార్జున సాగర్ మరియు ఆ పై తరగతి రిజిస్టర్డు సివిలు కంట్రాక్టర్ల నుండి పిలవగాంచిన సమ్మతుల మేరకు, సమర్పించబడిన కంట్రాక్టర్ల నుండి సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నెం. I డివిజను ఒంగోలువారికి, ఒంగోలులోనూ వారి కార్యాలయములో ది. 20—1—77 మధ్యాహ్నం 3—00 గంటల వరకు తీసికొనబడును. అదే రోజున 3—30 గంటలకు టెండర్లు తెరవబడును.

క్రమ సం.	పని పేరు	భరితము రూపాయలు	పే ఆర్డర్ ఎకౌంటంట్ ఆఫీసరు	టెండరు ఫారము ఖరీదు	కంట్రాక్టర్ కాం పరిమితి	కాంట్రాక్టర్ పేరు
1	2	3	4	5	6	7
1.	నాగార్జునసాగరు కుడి కాలువ [జమూరుకాలువ] క్రింద ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 22.87 [మై. 14. 1.460] నగల 4.0 అడుగుల గ్లాసిస్ క్రెపు డ్రాపు కట్టుబడి	1150	పే ఆండ్ ఎకౌంటంట్ ఆఫీసరు నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ఒంగోలు	21.00	రెండులు	[illegible]
2.	డిటో కి. మీ. 7.41 [మై. 4.4.546] వద్ద సింగిల్ లేన్ వంతెన కట్టుట.	1050	డిటో	21.00	5నెలలు	[illegible]
3.	డిటో కి.మి. 13.74 [మై. 8.4.440] ఆర్. టి. ఆర్ మ్లాయిస్ కట్టుట.	70	డిటో	21.00	3నెలలు	[illegible]
4.	డిటో కి. మీ. 2.85 [మై. 1.5.140] 4 ఎల్. టు ఆర్ టేకు మ్లాయిను కట్టుట.	45	డిటో	21.00	3నెలలు	[illegible]
5.	డిటో కి. మీ. 2.85 [మై. 1.5.140] 5 ఆర్. టు ఆర్ టేకు మ్లాయిను కట్టుట.	70	డిటో	21.00	3నెలలు	[illegible]
6.	డిటో కి. మీ. 3.45 [మై. 2.0.070] హెడ్‌మ్లాయినుకట్టుట	100	డిటో	21.00	3నెలలు	[illegible]
7.	నాగార్జునసాగరు కుడి కాలువ [జమూరుకాలువ] కింద ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 4—077 [మై. 2.4.250] వద్ద ఆర్ టేకుమ్లాయినుకట్టుట	55	డిటో	21.00	3నెలలు	[illegible]
8.	డిటో కి.మీ. 4.077 [మై. 2.4.250] 8ఆర్.టు 2 రెట్ల కట్టుట.	50	డిటో	21.00	3నెలలు	[illegible]

టెండరు ఫారము కొరకు దరఖాస్తులు నాగార్జునసాగరు కాలువ నెంబరు 1 డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఒంగోలువారి పేర పెట్టుకొనవలెను.

దరఖాస్తులో టెండరు ఫారముల ఖరీదు, అయిదవ గడిలో తూపిన విధముగా బ్యాంకు డిమాండు (డ్రాఫ్టును పే ఆండ్, ఎకౌంటంట్ ఆఫీసరు నాగార్జునసాగరు ప్రాజెక్టు ఒంగోలువారి పేర తీసికొని జతపరచవలెను. ఏ తరగతిలో రిజిస్టరు చేయబడినదో తెలుపుతూ దరఖాస్తులో రిజిస్ట్రేషను సర్టిఫికేటు విధిగా జతపరచవలెను. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు ది. 10—1—77 సాయంకాలము 5—00 గంటల వరకు తీసికొనబడును. టెండరు ఫారములు కార్యాలయము పనిచేయు దినములలో ది. 12—1—77 నుండి ది. 15—1—77 వరకూ నాగార్జునసాగరు కాలువ నెంబరు 1 డివిజను నెం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయము ఒంగోలులో యివ్వబడును. నాగార్జునసాగరు కాలువ డివిజను నెం. 1 ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారికి ఏ టెండర్లనైనను లేదా అన్ని టెండర్లను ఏ విధమైన నష్టం యిచ్చి యివ్వనవసరము లేకుండా నిరాకరించుటకు అధికారము గలదు. టెండరు ఫారము ఖరీదు తిరిగి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు.

స్థలము- ఒంగోలు,
తేది— 15—12—76

నాగార్జునసాగర్ కాలువ డివిజన్ నెం. 1
ఒంగోలు.

కడపలో ఇ. ఎస్. ఐ. ఆస్పత్రి నిర్మాణం: అంజయ్య ప్రకటన

(స్వకీయ విశేషం)

కడప, డిసెంబరు 20: కడపలో ఇ.ఎస్.ఐ. ఆస్పత్రిని నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని కార్మికశాఖామంత్రి శ్రీ టి. అంజయ్య ప్రకటించారు. ఆయన ఇక్కడ [illegible] ప్రభుత్వ పెడ్‌క్వార్టర్స్ అన్నిటిలో ప్రత్యేం [illegible] టి.యు.సి కడప విభాగం కార్మికుల ఏర్పాటుచేయబడిన కుటుంబ నియం [illegible] లిరానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రసంగించారు ఆయన కుటుంబ నియంత్రణను పాటించవ్యవాద సమాజాన్ని స్థాపించాలన్న లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వానికి సాయపడాలని [illegible] పి చేశారు

[illegible]కరు [illegible] పి. ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల విషయంలో కడపజిల్లా, లక్ష్యాన్ని అధిగమించిందని లక్ష్యానికి పైగా 6311 శస్త్రచికిత్సలు జరుపబడ్డాయని ఆయన చెప్పారు. కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకునే కార్మికులకు ట్రాన్స్‌పోర్టేషన్ సహాయకరించడానికి పరిశ్రమల యాజమాన్య వర్గాలు అంగీకరించినట్లు ఆయన తెల్పారు. కడపలో కొత్త ఆస్పత్రి నిర్మాణానికి గ్రాంటు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి హెల్త్ యూనిట్ పథకాన్ని పటిష్టపరచడానికి ఎరాళం ఇచ్చినందుకు ఆయన ఐ.ఎన్.టి.యు.సి. జిల్లా విభాగాన్ని అభినందించారు.

జిల్లా విభాగం అధ్యక్షుడు శ్రీ ఎం. వీ. పంజన్న ప్రసంగించారు. ప్రారంభంలో ఆస్పత్రి నూపరం పెండెంటు శ్రీ రామచంద్రరావు స్వాగత వచనాలు పల్కారు. జిల్లా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఆర్. కృష్ణ భగవాన్ వందనసమర్పణ కావించారు.

కార్మిక చట్టాలను శీఘ్రగతిని అమలు పరచడానికి కార్మిక శాఖను విస్తరించే ప్రతిపాదనను రద్దుచేసే నిమిత్తం ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియంచిందని శ్రీ అంజయ్య కార్మిక సమస్యా సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెల్పారు. కడపలో పారిశ్రామిక సంబంధాల అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న ఐ.ఎన్.టి.యు.సి. జిల్లా విభాగం కోర్కెను అమలు చేస్తూ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు. కొత్త కార్మిక చట్టాలను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ను మరిని పంపవలసిఉన్నదని, కొన్ని ముఖ్యమైన సందర్భాలలో కేంద్రంతో నిబంధనను సడలించాలని అయన కోరారు. కార్మిక చట్టాలలో మార్పులు తెవాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నదని ఆయన చెప్పారు. పనిచేయకపోతే పారి కనీసవేతనాలను సమీక్షించడం, అవసరమైతే వేతనాలను పెంచడం జరుగుతుందని మంత్రి వివరించారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. వ్యవసాయ కూలీలు ముప్పుగు అన్ని వర్గాల కార్మికులకు ప్రావిడెంటు ఫండ్ సౌకర్యం విస్తరించబడుతుందని ఆయన తెల్పారు.

కలెక్టరు శ్రీ పి.ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. [illegible] సంఘ, [illegible] రెడ్డి, ఎం.డి.

న్యూఢిల్లీ, డిసెంబర 19: మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సదయగౌండర్ కైలాసంను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. ఈ నియామకం ఆయన కొత్త పదవిలో చేరినప్పటి నుంచి అమలులోకి వస్తుంది.

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం పునరుద్ధరణ

హైదరాబాదు, డిసెంబరు 20: ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం పునరుద్ధరణ కోసం శ్రీ ఎ.ఆర్. కృష్ణ అధ్యక్షతన ప్రముఖులతో ఒక సంఘం ఏర్పాటయింది.

త్వరలోనే, మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో సాంస్కృతిక సభలు జరపడాని ఈ సంఘం సంకల్పించింది.

[illegible] పి. గోవింద రావు, శ్రీ డి. సీతారామయ్య ఈ సంఘానికి ప్రధాన కార్యదర్శి కోశాధికారిగా ఎన్నికయ్యారు. [illegible] యుతులు బి. కృష్ణంరాజు, వి. వారాయరావు, డి.కె. రావు, సి. బయ్యపరెడ్డి (ఎం.పి), బి. చంద్రశేఖరం, డా. వి. భక్తిభరరావు ఎం ఎల్ ఏ పి, పద్మనాభం (ఎం ఎల్ ఏ , ఎం.పి. సుబ్బారావు, ముమ్మకాని సుబ్బారావు ఉపాధ్యక్షులు

శ్రీ బి. ఇంద్రసేనరెడ్డి నిర్వాహక కార్యదర్శిగా, ఇ. సీతారామయ్య, [illegible]పద, డా శంకరరావు, అత్తి. కృష్ణారావు, పి. ఆదినారాయణ, ఎన్. వి. ఎస్. రాజు, ఎం. ఎస్. మూర్తి, [illegible] సంపత్కుమార్, వి డి యాల చంద్రశేఖరరావు సంయుక్త కార్యదర్శులుగా వుంటారు.

బాంకులు పేదల అవసరాలు తీర్చాలని రంగారెడ్డి ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 20 : బాంకులు ధనికులకు సేవ చేయడానికి బదులు సామాన్యుల అవసరాలను తీర్చే ప్రజాసంస్థలుగా పని చేయాలని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పీడల రంగారెడ్డి ఆదివారం ఇక్కడ కరూరు వైశ్యా బాంకు 92వ బ్రాంచికి పారంభోత్సవం చేస్తూ తెల్పారు. కొత్త బ్రాంచిలను పట్టణాలు, నగరాలలో కాకుండా గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించాలని, గ్రామాలలో రైతులు ఎనభై శాతం మంది నివసిస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో బాంకు బ్రాంచిలను ప్రారంభించడానికి 945 కేంద్రాలను గుర్తించినట్టు ఆయన తెలియజేశారు. సన్నకారు, పేద రైతులకు సాయం చేయడానికి రాష్ట్రములో మరో రెండు ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రారంభించడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమంలోని పన్నెండు అంశాలు ప్రజలకు బాంకులు చేయవలసిన సహాయానికి సంబంధించినవే.

1969 లో ఆంధ్రప్రదేశ్‌లో 75000 మందికి బాంకు సేవలు లభిస్తూ ఉండేవి. అప్పుడు 578 బ్రాంచిలు ఉండగా ఇప్పుడు 1572 ఉన్నాయి. ప్రస్తుతం కేరళలో 14000 మందికి, కర్నాటకలో 15000 మందికి, తమిళనాడులో 19000 మందికి, ఆంధ్రప్రదేశ్‌లో 28000 మందికి ఒక బాంకు ఉన్నది. దేశం మొత్తంమీద సగటున 25000 మందికి ఒక బ్రాంచి ఉన్నది. నల్లగొండ జిల్లాలో 55000 మందికి, కరీంనగర్ జిల్లాలో 52000 మందికి ఒక బ్రాంచి చొప్పున ఉన్నది. ఈ అసమానతలను తొలగించి రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో మరికొన్ని బ్రాంచిలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. సహకారోద్యమం పటిష్టంగా లేని ప్రాంతాలలో గ్రామీణ బాంకులను నెలకొల్పాలని ఆయన కోరారు. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పై మాటలను ఉదహరిస్తూ ఆయన బాంకుల నుండి తీసుకున్న అప్పును తిరిగి చెల్లించడంలో ధనికుల కన్న పేదవర్గాలే శ్రద్ధ చూపిస్తున్నారని, ఈ విషయంలో పేదలు చిత్తశుద్ధితో, నీతి నియమాలతో వ్యవహరిస్తున్నారని చెప్పారు. కోస్తా జిల్లాలలో ఇటీవల తుఫానుల వల్ల, పంటలు మునిగి వాటికి కలిగిన నష్టం రెండు వందల కోట్ల రూపాయిలు మొదలుకుని మూడు వందల కోట్ల రూపాయిల దాకా ఉన్నదని, ప్రభుత్వ ఆస్తికి కలిగిన నష్టం సలభై ఐదు కోట్ల రూపాయిలని ఆయన తెల్పారు. కర్నూలు జిల్లాలో అనావృష్టి ఫలితంగా అమ్మకంపన్ను తాలూకు ఆదాయం బాగా తగ్గిపోయిందని ఆయన చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. బాంకు అధ్యక్షుడు, కార్యనిర్వాహకాధికారి శ్రీ పి. జి. శరణ్యన్ స్వాగత వచనాలు పల్కారు. అభివృద్ధి విషయాల అధికారి శ్రీ కె. నరసింహులు సందేశాలు చదివి వినిపించారు. వ్యవసాయ విపణి సంమార్థ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య సౌభాగ్య జ్యోతిని వెలిగించారు. జిల్లా రైతు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రమురామిరెడ్డి, శ్రీ కె. వి. సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీ పీడతల రంగారెడ్డిని శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ పాలాది రామయ్య శాలువాలతో సన్మానించారు. మేనేజరు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం వందన సమర్పణ కావించారు.

జిల్లాలో ఏర్పడ్డ దుర్భిక్షాన్ని గురించి మంత్రి జిల్లాకలెక్టరు శ్రీ బి. నాగేశ్వరరావు, జిల్లా రెవిన్యూ శాఖాధికారి శ్రీ టి. ఎస్. ఎస్. స్వామితో చర్చించారు. తర్వాత పత్రికా విలేఖరులు ఆలూరు తాలూకాలోని దుర్భిక్ష పరిస్థితిని గురించి, అక్కడ ఏర్పడ్డ మంచినీటి కొరతను గురించి మంత్రికి తెలియచేశారు. పత్రికా విలేఖరులు ఇటీవల ఆలూరు తాలూకాను సందర్శించారు.

ప్రజా, సమా

గంటల పంచాంగం

1976 డిసెంబరు 21 మంగళవారం శ్రీ నలనామ సం. మార్గశిర బహుళ అమావాస్య ఉ. 7.38 ఏప్రిల్ శుద్ధ పాడ్యమి తె. 4.39 మూల సా. 7.52 శేషవర్జ్యం 6.54 కు. వర్జ్యం సా.6.26ల 7.52 కు, వర్జ్యం తె.4.39ల 6.07కు 1976 డిసెంబరు 22 బుధవారం పుష్య మాసం శుద్ధ విదియ రా. 2.06, పూర్వాషాడ సా. 5.50, వర్జ్యం రా. 1.30 ల 2.50 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులే యివి యొసరించిన
పరవర యప్రియము తన మనంబు నమగు దా
వారులకు నవిసేయుకునికి
పరాయణము పరమ ధర్మపథము శిల్పన్.
[మహాభారతము.]

శ్రీ నలనామ సం. మార్గశిర బహుళఅమావాస్య
మంగళవారం

గృహ నిర్మాణం

భారతదేశంలో గృహ నిర్మాణాన్ని గురించి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవటానికి మొదటి నుంచీ ప్రయత్నిస్తూనే ఉంది. ఇళ్లు లేని సమాజాలు ఉండకూడదని అనిపించదు. అయితే, వాతావరణాన్నిబట్టి గృహనిర్మాణం మారకతప్పదు. ఈ రకం మార్పులో నిర్మాణ వస్తువుల పాత్ర అధికంగా ఉంటుంది. సాంఘిక భావాలనిబట్టి కూడా కట్టడాలు మారుతూ ఉంటాయి. వీటి విషయంలో నిర్మాణ వస్తువులు అవసరాన్ని మించిన పాత్రని నిర్వహిస్తూ ఉంటాయి. భారతదేశం అంతా ఒకే రకం వాతావరణం లేదు. వాడవచ్చునేమో కనుక్కోవాలి.

ఎండ, చలి, వాన–వీటిని దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా గృహ నిర్మాణాలు జరగాలి. నగరాలలో చోటుకి ఇబ్బందిగా ఉంటుంది. కనుక విస్తీర్ణంకన్నా నిలువు ముఖ్యంగా ఉంటుంది. విత్తు పెరిగిన కొద్దీ నిర్మాణ వస్తువులలో వైవిధ్యం తగ్గుతూ ఉంటుంది. కలకత్తాలో రాష్ట్ర గృహనిర్మాణ మంత్రుల సమావేశంలో ఇళ్ళు కట్టటానికి కావలసినంతగా వనరులు లభించటం లేదేమోనన్న ఆందోళన వ్యక్తం అయింది. ఈ రంగంలో అభివృద్ధి అధికం కావటానికి కొన్ని విధానాలు అవలంబించాలన్న సూచనలు వెలువడ్డాయి. గ్రామ, ప్రాంతాలలో గృహ నిర్మాణాన్ని గురించి నిక్కచ్చగా శ్రద్ధ తీసుకొనాలన్న సూచనకూడా వెలువడింది. అభివృద్ధి కార్యక్రమాలకి తోడుపడే కేంద్ర గృహనిర్మాణసంస్థ ఏర్పాటు కావాలని సమావేశంలో ప్రాలగొన్న వారు సిఫారసు చేశారు. వల్లెటూర్లలో నిక్కచ్చగా కర్చుఅయ్యే వస్తువులతో పెద్దవిత్తున ఇళ్ళు కట్టటం వీలుకాదు. చవుకగా ఇళ్ళు నిర్మించటంకోసం ప్రయత్నాలు ప్రయోగాలు, పరిశోధనలు చాలా కాలంగా జరుగుతూనే ఉన్నాయి. ఇవి అంతగా ఫలితాలని ఇచ్చినట్లు తోచదు. పెద్దనగరాలలో స్థలాల మీద పత్తిడివి తగ్గించటానికి కొంతకాలంకింద చట్టాలు అమలు అయ్యాయి కాని ఇంతవరకు జరిగినది ఏమిటో స్పష్టంగా తెలియటం లేదు. వాస్తుశాస్త్రవేత్తలు గృహ నిర్మాణంలో పాశ్చాత్యదేశాల అనుకరణని తగ్గించుకోవటం అవసరం అనిపిస్తుంది. ఏ ప్రాంతంలో కట్టే ఇళ్లు ఆ ప్రాంతంలో జీవించేవారి సాంఘికాచారాలకి కూడా కొంత సరిపడేట్టుగా ఉండాలి. వస్తుతం ఉక్కుని అధికంగావాడే సిమెంట్ కాంక్రీట్ నిర్మాణం బాగా ప్రచారంలో ఉంది. దీని బదులు ఇతర నిర్మాణ పద్ధతులని వేటినయినా వాడవచ్చునేమో కనుక్కోవాలి.

పూవుల పూత పగలు: రాత్రి

ఆదినుండి మొక్కల వ్యాపకతకు కారణమైన పూలకు, ప్రధానమైనవి అనిపించే భావ సంబంధమున్నది. పుష్పసాయజీవి ముఖ్యవృత్తిగాగల అధిక సంఖ్యాకులగు మన ప్రజకు పూలపై వున్న ఆసక్తి వాటి ద్వారా లభించు ధాన్యము పళ్ళు మొదలగునవి కాగా, ఒకే తరగతికి చెందిన మొక్కలు వున్నట్లుండి ఒకే కాలములో పూతకు వచ్చుట శాస్త్ర పరిశోధన దృష్ట్యా ఆసక్తికరమైన విషయము. ఎంతకాలం తరువాత, ఏ వేళలో పూయాలి అనేది మొక్కజాతుల్ని 'జీన్స్' బట్టి అది పెరుగు కాలావరణం మీద ఆధారపడి వుంటుంది. అట్టి వాతావరణ పరిస్థితులలో 1) పగలు. రాత్రుల కాలపరిమితి 2) ఉష్ణోగ్రత మైనవి.

పగలు - రాత్రుల కాలపరిమితి పూలు పూయడం పై ప్రభావాన్ని కలిగి వున్నదని విషయాన్ని గుర్తించి దానికి సంబంధ పడిన వారిలో మొట్టమొదటి వారు (1896), ఇంగ్లాండ్ (1918) లకు చెందిన వారైనా ఆ విషయాన్ని ప్రకటించిన తొలిరుజువునిచ్చిన గార్డనర్ మరియు అలార్డ్ అనే అమెరికా వ్యవసాయ సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు. వారు అక్కడ విషయంపై 1920 లో కృషి చేశారు పరిశోధన జరిపి, 24 గంటలలో పగలు – రాత్రుల కాలపరిమితి మొక్కల పెరుగుదల–ముఖ్యంగా పూలు పూయడంపై చూపే ప్రభావాన్ని 'ఫొటో పీరియాడిజం' అనే పేరుతో వివరించారు. మొక్కలలో అధిక సంఖ్యలో పూలు పూయడానికి రాత్రి పగలు రాత్రుల కాలపరిమితుల పై ఆధారపడి పుష్పించే ప్రక్రియం నిర్విఘ్నంగా జరుగుతుంది.

'పగలు' పిలవబడ్డ సంయోగ క్రియపై సూర్యరశ్మి తీవ్రత లేక తగ్గుదల ద్వారా కాక, 24 గంటలలో కొంతసేపటి (లేక మిట్టి) కాలపరిమితి అనగా రాత్రి పొడవు తగ్గించటం ద్వారా పూలు పూయడాన్ని విర్ణయిస్తుంది. ఆసక్తి తెలుసుకోవలసిన విషయం. అట్టి రకం వ్రక్షకీయుకు అవసరమైన సూర్యరశ్మి పాలుపు.

డాక్టర్ జి.ఎస్.ఆర్. మూర్తి
(ఇం.ఎల్ పిలాట్లో తిరిగి తిరుగుబాటు పిల్లవాడు)

అదు ఏదు రకాలుగా విభజించినా, అందులో చాలా మొక్కలు రెండు క్రింది పేర్కొనబడిన మూడు రకాలకు సంబంధం కలిగి వుంటాయి.

1) పగలు తక్కువగా వున్నప్పుడు పూలు పూచే మొక్కలు.

ఈ మొక్కలు పూలు అనేలు పూయడానికి కావ లేక తొందరగా పూయడానికి కావ మరికి ప్రేమ్ తక్కువగా వున్నప్పుడు పూలు పెద్దవిగాను వుండాలి. అట్టి వారిలో ముఖ్యమైనవి వరి, చిక్కుళ్ళు జాతికి చెందిన కొన్ని మొక్కలు. వరి పగలు ప్రేమ్ తక్కువగా వున్నప్పుడు పూలు తొడగడం ప్రారంభించకూడా శెలవిన విషయం. అలా గాక రాత్రి తక్కువగాను, పగలు ఎక్కువగానువుంటే పూయడం ఆలస్యం అవ్వవచ్చును లేక అసలు పూయక పోవచ్చును.

2) పగలు ఎక్కువగా వున్నప్పుడు పూలు పూచే మొక్కలు.

ఇవి పై రకానికి పూర్తిగా భిన్నమైన పరిస్థితి. అనగా పగలు చిక్కువ, రాత్రి తక్కువగా వున్నప్పుడు పూలుపూయుచును. ఇట్టివానిలో గోధుమ, బంగాళదుంప మొదలగునవి కలవు.

3) పగలు రాత్రుల కాలపరిమితిచే పూలు పూచే కాలంలో సహకరించని మొక్కలు.

ఈ మొక్కలకు పూల పూయడానికి నిర్ణీతమైన పగలు రాత్రుల అవసరం లేదు. అనగా వాటి కాలపరిమితి లేదా మొక్కలు పూలు పూచే సమయం పై ఎట్టి ప్రభావాన్ని కలిగి లేదు. ఇట్టివానిలో టొమాటో, బటాని మొక్కలు ముఖ్యమైనవి.

పైన పేర్కొనబడిన మొదటి రెండు రకాలలో పగలు కాలపరిమితికన్నా ముఖ్యమైనది రాత్రి కాలపరిమితి అని పరిశోధకుల్ని బయలుపడినది. అనగా 24 గంటల కాలంలో రాత్రి (మిట్ట) సమయం పూలు పూయడంపై అధిక ప్రభావాన్ని కలిగి వున్నది. అందువల్ల మొదటి తరగతి మొక్కలకు కొన్ని గంటలకు మించిన రాత్రి సమయం పూలు పూయడానికి అవసరం.

రెండవ తరగతి మొక్కలలో రాత్రి కొన్ని గంటలను మించితే పూలు పూయకుండా చేయడం గాని లేక ఆలస్యంగా పూయిస్తు గాని చేస్తుంది. ఈ పగలు రాత్రుల కాలం నిర్ణీతమైన పుష్కలత పరి మార్పు చెందక సంవత్సరంలో ఏ ఒక్క రోజును తీసుకున్నా అది అక్రికం సంవత్సరాలలో అదే రోజు ఎంత వున్నదో అంతే వుంటుంది. అందువలనే ఒకే రకమైన మొక్కలు సమానలను ప్రభావితం చెయ్యగలవు.

వ్యవసాయంలో పగలు రాత్రుల ప్రభావాన్ని గురించిన విజ్ఞానాన్ని పలు రకాలుగా వుపయోగించుకోనవచ్చును. పూలు త్వరగా పూయడానికి పగటి కాలాన్ని కల్పిత క్రియ ద్వారా తగ్గించటం లేక పెంచడం, అలా అవసరం లేని మొక్కల (లక్ష కళాలలు) లో పూలు రాకుండా చేయడానికి లేదా పరిజ్ఞానాన్ని వుపయోగించుకోవచ్చును. అలాగే పైన చెప్పబడిన తరగతులలో మరొకటి తరగతికి చెందిన మొక్కలు - అనగా పగలు రాత్రుల పరిమితులచే ప్రభావితం కాని రకాలను తయారుచేయడానికి కృషి జరుగుతూ వున్నది. అట్టి రకాలు ఒకే ప్రదేశంలో పరేపత్సరంలో ఏ బుతువులోనైనా వ్యవసాయానికి పనికి వచ్చును. రాత్రి పగలు అనేవి కేవలం మొక్కలు పూలు పూయడం పైనే కాక, చెట్ల, ఆకులు రాల్చడం, దుంపల మొక్కలలో దుంపలు ఊరడం ఆదిగా గల అనేకమైన ప్రక్రియలను ప్రభావితం చెయ్యగలవు.

విద్యార్థులకు మేలు

అయ్యా, టైప్‌రైటింగ్ (హయ్యర్) పాసయినవారూ, కొంతమంది మెకానికల్ ఇంజన్లలో తప్పుతున్నారు. ఎందువలననగా, ఆ పరీక్ష వ్రాత పూర్వముగా లేనందున కొందరు భయస్థులు. శాఖవారు అడిగిన ప్రశ్నలకు తత్తరపాటుతో సరైన జవాబులు చెప్పలేకపోతున్నారు. రు. 50 ఫీజుకట్టి టైప్‌రైటింగ్ పాస్కై మరో యాభై రూపాయలు మెకానికల పరీక్షకు కట్టి, డబ్బు వృధాయే కాకుండా, కాలాన్ని కూడా వృధా చేసుకోవలసి వస్తుంది. కాబట్టి సాంకేతిక విద్యాశాఖవారు మెకానికల పరీక్షను వ్రాత పూర్వకముగా చేసిన యెడల ఎందరో విద్యార్థులకు మేలు జరుగగలదని ఆశిస్తున్నాను.

వెలగలేటి రామలింగావారి, ఇంటర్మీడియట్, ఏ. ఎస్. ఏ. ఎల్. కళాశాల, అనకాపల్లి—531001.

తుమ్మపాలలో ...

అయ్యా, అనకాపల్లి తాలూకా అయిన తుమ్మపాల గ్రామము పేజర్ పందాయితీ అయినప్పటికి ఈ గ్రామములో ఆసుపత్రి లేనందున ఇచట ప్రజలు చాలమంది వ్యాధులగు గురి అగుచున్నారు.

పట్నాల రమణ, తుమ్మపాల.

కరెంటు కొరత

అయ్యా, మా నందికొట్కూరు తాలూకాలో గత కొలది రోజులుగా కరెంటు పోవుచున్నది. ప్రతిరోజు రాత్రి భోజనము చేయు సమయములో, చదువుకొను సమయములలో పోవుచున్నది. దీనివలన పల్లికు పరీక్షలు వ్రాయు విద్యార్థులగు మాకు చాల అసౌకర్యముగా యున్నది. కరెంటు పోవుటవలన ఎన్నో పనులకు కూడ ఆటంకములు గలుగుచున్నది.

పి.ఎ. రమణ్ప్రసాదు, రెండవ సంవత్సరము ఇంటర్మీడియట్, గవర్నమెంటు జూనియర్ కళాశాల, నందికొట్కూరు తాలూకా, (కర్నూలు)

తర్జనభర్జన అవాంఛనీయం

అయ్యా, ఆస్థానకవి నియామకంపట్ల మహాశయులు తీరని ఆవేశాలతో సూచించిన పలు కవుల వారి నవిషయములు యుక్తాయుక్తమే. కాని అవి రాను రాను కొన్ని ఆదారములనుబట్టి తాతిలో నందన చందనముగా రస్సెక్కుట హేమంత సమయముకాదు. ఇటువంటి అనర్థకాలు సహించి దీర్ఘయువరులు అనలు అస్థాన పీఠం రద్దు కోరటం కవుల వ్రసక్తి యుక్తికే అపారహేతు భంగం.

అస్థానపీఠంకు కవిసామ్రాట్ విశ్వనాథ అస్థానమునకు ఆయనే సంభూతుడని జ్ఞాన సంపదగలవారు సహితము సంబోధించుట కవి వ్రసంసలకు వెన్నుపోటులాంటిదని ప్రతిఒకరికి అవగాహన మవుతుంది. ఇక్కడ దారాళములేని విమర్శలు యే ఒక్క రాజకార్యము అందే యిమిడియున్నవి. కాని రాజ ప్రజల మేద శక్తికి తోడుగా నిలిపి కవి సార్వభౌమములకు ఎంతమాత్రము వర్తించదు.

అది ప్రారంభ దశనుండి పెళ్ళగిల్చి మన్నున రాజకార్యముల సారద్యమునందేమి! కవి చాతుర్య పాండిత్యమునందేమి! కళాభిమానుల నైపుణ్యమునందేమి! సంగీత పీఠిక లల్లికల గాన మాదుర్యమునందేమి! కాలచక్రము తిరుగాడినకొద్ది రాను రాను ఒకరు మిన్న మరొకరు నల్గిన మహాద్భుత నయనాలు మన ముక్కోటి ఆంధ్రుల పేరట విజయ శంఖనాదాలు వింకను మారుమ్రోగుతూనే ఉన్నాయ్. మనం వింటూనేయున్నాం.

అట్టి వారిలో సమకాలికుడైన కార్య దర్శికుడు ప్రజాభిమానుడు రాష్ట్ర ప్రగతికిలుడని పలువోట్ల ప్రవంచింపబడుతున్న ముఖ్యమంత్రి జలగం వెంగళ రావుగారికి స్థానకవి యెన్నికవట్ల ఆయన కొక సమస్య కానేరదు. ఇందు నిమిత్తమై ఒక కవిరత్నాని సకాలములో వెలుగులోనికి తేగలరని నేను మిక్కిలిగా ప్రార్థించుచున్నాను.

డి. బెంజమిన్ ఫ్రాంక్లిన్, తోట్లవల్లూరు, కృష్ణాజిల్లా.

సమస్యల వలయంలో వేములవాడ

అయ్యా! మా వేములవాడ జనాభా రెండవ 15 వేలయినా ఇచట కూరగాయల మార్కెట్టులేక, నడివీధిలో కూరగాయలు పెట్టుకొని అమ్మవలసి వస్తున్నది. వవనాల రాకపోకల ఇబ్బందులవలన అమ్మేవారికి ఇటు కొనేవారికి కష్టమై వుంది. వస్త్రులు దానాలు చేసే గ్రామ పంచాయితీకి ఈ విషయంపై దృష్టి పోలేదు.

ప్రైవేటు డాక్టర్లవద్ద ఫీజులు దండించే స్థోమతలేని పేద ప్రజానీకి ఆరోగ్య విషయంపై ఇచ్చట ఇంతవరకు ప్రభుత్వ ఆస్పత్రిలేదు. రెండు దశాబ్దాలనుంచి పడుపబడుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్వంత భవనం లేనందున పూరిపాకలో— సగం మిగతా సగం కూలిన పాత బంగళాలో లద్దెకు నడుపుచున్నారు. పై రెంటి నిర్మాణానికై విరాళాలు వసూలుచేసినా ఇంతవరకు నిర్మాణ పనులు లేవు.

వీధి మధ్యలోని పెద్ద దుర్గంధమైన ఒక మురుగుకాలువ, వీధులన్నియు చిత్తా చారం ఇనుకపేస్తే రాలని నాచుతో అపరిశుభ్రయమైనవి ఉన్నా గ్రామ పంచాయితీకగని, పంచాయితీ సమితిగా పట్నంపులకు వోచు కొలేక వివసులు అనేక అవలోక్య బధలకు గురియ గుచున్నారు.

ఇది క్షేత్రమగుటవలన వచ్చిపోయే ప్రయాణికుల సంఖ్య వివరీతంగా ఉంటుంది. ఆర్. టి. సి. వారి దయ కొక సరైన బస్‌స్టాండులేక విలువ నీడకు తగిన షెల్టర్‌లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారు. విలువెడు గోతులతో వెండి యున్న ఈ బస్‌స్టాండులోని గోతులు పూడ్చి సరళం చెడలు చేసేందుకు దేవాలయం వారికిగాని, గ్రామ పంచాయితీకిగాని, ఆర్. టి. సి. వారికిగాని మాత్రం శ్రద్ధ కట్టింపులేవు.

ఇక బస్‌స్టాండ్‌నుంచి దేవాలయం వరకువేసిన 'తారురోడ్డు'' ఇది కచ్చా రోడ్డు అని చెప్పకూడ వీలులేదు. గజం గజం గోతులు, చెల్లా చెదరం, ఇరుప్రక్కల మురుగు కాలువలతో ఆ రోడ్డు వెడల్పులేక ఒక బస్ నిలవలేక గగనమైనయున్నది.

ఈ మధ్యలోనే గ్రామ పంచాయితీ వారు పన్నులన్నియు రెట్టింపు చేశారు. 65 శాతంవరకు పురాతన ఇండ్లలో నివసిస్తున్న పేద ప్రజానీకానికి ఈ ఇండ్ల పన్నులు తలకు మించిన భారమైంది.

ఇక్కడి గ్రంథాలయానికి స్వంత భవనంలేదు. పుస్తకాల కొరత, పత్రికల కొరతతో వరమంతా మూతబడే ఉంటుంది. పోస్టాఫీసుకు స్వంత భవనం లేదు.

ఎన్. ఎన్. శర్మ, పత్రికా పాటకుల సంఘం కార్యదర్శి, పత్రికా పాటకుల సంఘం వేములవాడ—505302.

కడప-తిరుపతి బస్సులు

అయ్యా! కడపనుండి తిరుపతికి, బస్సులు సరిగా నడపటలేదు. ఎక్స్ యిరీ ఆఫీసులో పనే వేళ ఒకటి, బోర్డులోవున్న వేళ ఒకటి. బస్సులు వచ్చే వేళ ఒకటి బోర్డులో చూపించిన సమయానికి ఏపూరి బస్సులరవు. బస్సులు ఉన్న సమయంలో బోర్డులో వుండవు. బోర్డులోవున్న కన్పి నడియాలలో బస్సులరావు ఇచ్చటనుంచి తిరుపతి యూనివర్శిటీలో చదువుకొను విద్యార్థులకు ఈ బోర్డు, ఎక్స్‌యిరీ ఆఫీసు చాల కష్టాన్ని కలిగిస్తున్నాయి. కర్నూలుకుబస్సులురెండు విధాలుగా వున్నాయి (1)(ఫాస్ట్ పాసింజరు (2) ఎక్స్‌ప్రెస్). రెండవది గమ్యస్థానం చేరడానికి పట్టేకాలం ఒకటే. రెండూ ఒకే స్టాపులో ఆగుతాయి. కాని రెండవ చార్జీలలో వ్యత్యాసం మూడు రూపాయల అరవై పైసలు విజయవాడ, హైదరాబాదు మొదలైన రాత్రి సర్వీసు బస్సులలో సీట్లు నెంబర్లు ప్రకారం రిజర్వు చేసుకొంటారు. కొన్ని బస్సులలో సీట్లు నెంబర్లు వుండవు. ఆఫీసులో అడిగితే కండక్టరు చెబుతాడు పొమ్మంటాడు. దీనివల్ల చార్జీ చూసి రిజర్వు చేసే కొన్నవారికి ఇబ్బంది కలుగుతోంది. అనంతవురానికి ప్రొద్దున్న రెండు, మధ్యాహ్నం రెండు బస్సులున్నాయి. అన్నీ ప్యాసింజరు బస్సులే రెండు ఎక్స్‌ప్రెస్‌లుగా మారిస్తే బాగుంటుంది.

ఈ అవక తవకలన్నీ సరిదిద్దాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్నాను.

టి. వి. బదరీ నారాయణరావు 51196
బళ్లారిసేతూరావువీధి కడప—516001

నీరియా-ఈజిప్టు అధ్యక్షుల చర్చలు

కెయిరో, డిసెంబరు 20 : పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి అనుసరించదగు దీర్ఘకాలిక విధానం గురించి ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్, సిరియా అధ్యక్షుడు హఫెజ్ అల్ అసద్‌ల మధ్య మొదటి విడత సంప్రదింపులుఆదివారంనుక్కడ ప్రారంభమైనాయి.

కుబే రివల్కిన్ భవనంలో ప్రారంభమైన సంప్రదింపులకు ఉభయదేశాల విదేశాంగ శాఖా మంత్రులు, ఈజిప్టు యుద్ధ మంత్రి జనరల్ అజ్జెల్ ఘనీ గమస్సీ పాల్గొనారయినారు. గమస్సీ ఇటీవలే సిరియా—ఈజిప్టు సాయుధబలాల సేనాపతిగా నియమింపబడ్డారు.

శనివారంనాడు శ్రీ అసద్ ఇక్కడికి వచ్చారు. ఈయన ఇక్కడ బుధవారం దాకా ఉండవచ్చునని అభిజ్ఞవర్గాలవారు తెలియచేశారు.

నీటిపారుదల శాఖ మంత్రి

హైదరాబాదు, డిసెంబరు 20 : మధ్యతరగతి నీటిపారుదల శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు 25వ తేదీన హైదరాబాదులో బయలుదేరి కడప, నెల్లూరు వెళ్లారు. నెల్లూరు నీటిపారుదల పథకానికి శంకుస్థాపన చేసి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తరువాత తిరోబాలయాయలపై మల లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి, అదేవిలో ఎన్. జి. ఒ. గృహ కాంప్లెక్స్ కి శంకుస్థాపన చేసి, అదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

మాడూరి సమస్యా

పొన్నాలలో...
(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరి బస్టాండులో కూర్చునేందుకు బెంచీలు కూడా లేవు.

యం. హరికిషన్, పొన్నాల, సిద్దిపేట తాలూకా (మెదక్)

ఇరువారం సమస్య

మా వూరి గ్రంథాలయంలో పుస్తకాల కొరత ఏర్పడింది.

సి. నటరాజన్, 2—21 ఎ రవుండ్ రింగ్ వీధి, ఇరువారం (చిత్తూరు)

దినపత్రిక కొరత

పంచాయతీబోర్డు వారు దినపత్రిక తెప్పించటం లేదు.

యండాల వెంకటరంగయ్య, సి. వెంకటాపురం, పయాపిటికాయగుళ్ళ (ప్రకాశం)—523346.

చిత్రవిచిత్రం

"ప్రేమ గుడ్డిది"

'ప్రేమకు లేవు సంకెళ్లు, మనసుకులేవు వాకిళ్లు' అన్న నారాయణరెడ్డిగారి మాటలు నూటికి నూరుపాళ్ళు నిజం. ప్రేమించేమనసు బాహ్యాసౌందర్యానికన్నా, హృదయ సౌందర్యానికే ప్రాధాన్యతనిస్తుంది. అంద చందాలు, అంతస్తులు, గుణగణాలు పీటన్నింటితో నిమిత్తం లేకుండానే కొన్ని కొన్ని హృదయాలు మమతలు పెంచుకుంటాయి. వరసలు కలుపుకోవాలని కలలు కంటాయి. అలాంటి కోవకు చెందిన స్త్రీయే కల్పన (జయచిత్ర) అనుకోని పరిస్థితులలో మురళీమోహన్‌ను చేరుకుంటుంది జయచిత్ర. అబలకదా! అని సానుభూతి చూపిస్తాడు మోహన్. మోహన్ ఇచ్చిన ఆ చొరవను శాశ్వతం చేసుకోవాలని తాపత్రయపడింది చిత్ర. 'వదలనురా నినురఘురామా, నా జీవితమే నవపారిజాతము, ఏ నాడో— అది నీకే అంకితము' అంటూ సంగీతంతో మోహన్ మనసును తనసొంతం చేసుకోడానికి శతవిధాలా ప్రయత్నిస్తుంది. జయచిత్ర మనోభీష్టం నెరవేరిందా? మోహన్ చిత్ర ప్రేమను అంగీకరించాడా? అనే సందేహానికి సమాధానాలు కావాలంటే శ్రీ అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్ నిర్మించిన "కల్పన" చిత్రం చూడాల్సిందే. వీటూరి వ్రాసిన పైపాటను మంజుల పాడింది తెరవెనుక.

రాఘవ దర్శకత్వం

"జ్యోతి" చిత్రంతో కీర్తిశిఖరాన్ని అందుకున్న కె. రాఘవేంద్రరావు దర్శకత్వంతో తయారైన మరోమనోజ్ఞ చిత్రమే 'కల్పన' క్రాంతికుమార్ నిర్మించిన ఈ చిత్రానికి సత్యానంద్ సంభాషణలకర్తగా, కె. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడిగా, చక్రవర్తి సంగీత దర్శకుడిగా, అంకిరెడ్డి కార్యశీలిగా, హేమచందర్ కళాదర్శకుడిగా పని చేశారు.

-శ్రీనివాస్.

ఎస్. పి. సినీ సంగీతం

ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం బృందం ఇటీవల కళాసాగరం ఆధ్వర్యాన సినిమాపాటలు పాడారు.

పెద ఆర్కెస్ట్రాతో కుమారి వసంత, కుమారి శైలజ, శ్రీనివాసులు రమణా, శశిరేఖ, శ్రీ వాసుదేవన్‌లతో కలిసి ఎస్. పి. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ సినిమా పాటలుపాడారు.

కళాసాగరం ఉప అధ్యక్షులు శ్రీ బాల సుబ్రహ్మణ్యం, ముఖ్య అతిథి, ఆర్థికమంత్రి శ్రీ పీడతల రంగారెడ్డికి ముఖ్యమంత్రి తుపాను బాధితుల సహాయ నిధికి రు.5001 చెక్కును అందచేశారు.

ఈ కార్యక్రమ ఆరంభంలో ఒక గంట సేపు విద్యుచ్ఛక్తి ఆగిపోయి, సభను నిరుత్సాహపరిచినందుకు ప్రభుత్వ తరపున తాము బాధ్యత స్వీకరిస్తున్నట్టు, శ్రీ రంగారెడ్డి చెప్పారు.

రసవంతమైన గాత్రకచేరి

"గాన రసార్ణవ" శ్రీ పురాణం పురుషోత్తమశాస్త్రి ఇటీవల శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం ఆధ్వర్యాన సంగీత కచేరి చేశారు. గురువులైన సంగీత కళానిధి ముసిరి సుబ్రహ్మణ్యయ్యరు గాత్ర పద్ధతిలో 4 గంటలు శ్రోతలను మైమరిపించారు. శ్రీ నేతి శ్రీరామశర్మ వయోలినుతో బహు చమత్కారంగా సహకరించారు. శ్రీ ఎన్. వి. రమణ మృదంగంపై గాత్ర మెళుకువలను వినిపించి చప్పట్లు అందుకున్నారు.

నాటక పోటీలు

జీవిత బీమా ఉద్యోగుల లలిత కళాసమితి 5 వ వార్షికోత్సవంలో మూడు రోజుల నాటక పోటీలను జరిపారు. నల్గొండ, వరంగల్లు, మచిలీపట్నం బృందాలు పాల్గొన్నాయి. మొదటి రోజున లాకాబతి డైరెక్టరు శ్రీపి. వెంకట్యాచార్లు ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. కడుపుటరోజున సినిమా రంగస్థల నటుడు శ్రీ భాను ప్రకాశంను సన్మానించారు. అధ్యక్షుడు శ్రీ వి. సుందరరాజన్ (డివిజనల్ మానేజరు) ఆయనకు శాల్వను కప్పి, సన్మాన పత్రమును అందచేశారు. "నట విశారద" అనే బిరుదును ప్రసాదించారు. సమాచార శాఖ డైరెక్టరు శ్రీమతి శ్రీ రాజ్యసిద్ధా ముఖ్య అతిథిగా విజేతలకు రోలింగ్ నీల్డ్ కప్పులు, బహుమతులను అందచేశారు.

-వాసు

సంగీతం

చిత్రసమీక్ష

శృంగారలీల

జానపదమోహం కయడం లేక దయుత్కారమయిన పదజాలంతో, వివిధ భావ పరిజ్ఞానంతో, కల్పనలతో అమాయకత్వం నిండిన జీవితం నరీ శేఖ. ప్రముఖ దర్శకుడు బాలచందర్ దర్శకత్వంలో తయారయిన జయశ్రీ చిత్రధారి శృంగారలీల చిత్రంతో ఈ వంగతిని విశదాత్మకంగా చిత్రీకరించారు.

పోలీసులకు ఉపయోగపడే పట్టుబడుతాడు. అతడిమీద వ్యాయస్థానంలో విచారణ ప్రారంభమవుతుంది. తమను రైల్లో కలుసుకొని, తన పేరు ఉపయోగించి టి. ఎం. ఒ. ద్వారా సొమ్ము తెప్పించుకొని మోసగించిన అప్పర్ ఆలీ అడవేసిన పరీక్షా అనేయువతి గుర్తిస్తుంది. గూరవారి కాశాలో అప్పర్ తాతికారిని పట్టుకొని ఎవరికీ తెలియకుండా పెళ్లిచేసుకొని జీవితంలో పిల్లలుగా జన్మించిన శర్మ ఈ పెళ్లిని నిరాకరిస్తాడు. సమాచార శాఖ డైరెక్టరు శ్రీమతి శ్రీ రాజ్యసిద్ధా ముఖ్య అతిథిగా విజేతలకు రోలింగ్ నీల్డ్ కప్పులు, బహుమతులను అందచేశారు.

-వాసు

భక్తి

మంగళవారం 21-12-76

శక సం. 1898 మార్గశిర మాసం 30

మేషం :— వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

వృషభం :— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. చికాకులకు గురి కాగలరు.

మిధునం :— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం :— వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

సింహం :— వ్యాపారంలో లాభాయం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య :— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. అన్నివ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

తుల :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

వృశ్చికం :— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు :— మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుస్కొంటారు.

మకరం :— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. అధికవ్యయం జరుగుతుంది.

కుంభం :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

మీనం :— ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

-మహేష్

బొమ్మలు

పేను తెలుగు సినిమాలు చూడనుగాబట్టి వాటిని మెచ్చుకుంటూ వ్యాసాలు వ్రాయగలుగుతున్నాను!

భారత వియత్నాం సాంస్కృతిక వప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 20 భారత, వియత్నాంలు ఒక సాంస్కృతిక వప్పందాన్ని 18వ తేదీన హనోయ్‌లో సంతకాలుచేశాయి.

ఫలం

మంగళవారం 21-12-76

శక సం. 1898 మార్గశిర మాసం 30

మేషం :— వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

వృషభం :— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. చికాకులకు గురి కాగలరు.

మిధునం :— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం :— వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

సింహం :— వ్యాపారంలో లాభాయం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య :— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. అన్నివ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

తుల :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారా

బాలభట సంఘాల వైశిష్ట్యం: మంత్రి దేవానందరావు ప్రశంస

సంగారెడ్డి, డిసెంబరు 20: బాలబాలికలు శారీరక, బుద్ధి వికాసాలకు బాలభట సంఘాలు తోడ్పడతాయని టూరిజం లైబ్రరీ శాఖ మంత్రి డా. పి. హెచ్. దేవానందరావు ఉద్ఘాటించారు.

మెదక్ జిల్లా భారత్ స్కౌట్స్—గైడ్స్ జిల్లా శిక్షణ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా ప్రకటించారు.

ఈ రాష్ట్ర సమారు వెయ్యమంది బాలభటులు పాల్గొన్నారని జిల్లా కలెక్టరు శ్రీ వి. వాంగ్చిన్ వెల్లడించారు. ఈ బాలభట సంఘాలు వివిధ ప్రదేశాలలోని 95 విద్యా సంస్థలను సంప్రదించి ఆయన తెలియజేశారు.

శ్రీమతి హెచ్. గ్రేసీ వాంగ్చిన్ ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ సందర్భంగా జిల్లా భారత్ స్కౌట్స్ గైడ్స్ భవనాన్ని రాష్ట్ర కమిషనర్ శ్రీమతి బల్లయ్య ప్రారంభించారు.

శ్రీమతి సుమర్ల దేవానందరావు వివిధ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది బాలభటులకు పతకాలు పంచిపెట్టారు.

కలెక్టరు వాంగ్చిన్ ఎన్నికలకు సహకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఎస్.ఎస్. పరిహార్, ప్రముఖులు జి.వి. రామారావు, ప్రజేవలు, నారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ ఎస్. ఎల్. ప్రసాదరావు సమన్వయపరచారు. శ్రీ ఎ. వి. శేషతిరావు వందన సమర్పణ చేశారు.

గ్రంథాలయంలో సమావేశం

స్థానిక జిల్లా గ్రంథాలయ కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టరుని. వాంగ్చిన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మంత్రి పి.వి.పి. దేవానందరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

జిల్లా లైబ్రరీ చైర్మన్ శ్రీ ఎస్. నరసింగరావు స్వాగతం చెప్పారు. క్యూరేటర్ శ్రీ కాన్ మహమ్మద్ వందన సమర్పణ చేశారు.



ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ నెల 14వ నిజామాబాదు సమావేశంలో మంచిప్పగానంలో జిల్లా బంజారా మహాసభని ప్రారంభించినప్పటి చిత్రం. (ఎం. ఎల్. ఏ.) రాష్ట్ర అగ్రో యిండస్ట్రీస్ చైర్మన్ శ్రీ ఎం. నారాయణ రెడ్డి ప్రసంగిస్తున్నారు. (రీయులు: జి. రాజారాం, శ్రీనివాసరావు (ఎం. ఎల్. సి.) ముఖ్యమంత్రి, రాజారావు మహారాజు (జంజారాం గురువు), డా. చక్రధర్ (ఎం. ఎల్. ఏ.), అమర్‌సింగ్ రాథోడ్ (ఎం. ఎల్. సి), మోజీరాం నాయక్ మొదలగువారు చిత్రంలో వున్నారు.

ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్ల నిబంధన పాటించాలని షెడ్యూల్డ్ తెగల విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 20: ప్రముఖులు బి. పి. రమణనాయక్, గవరాం, పి. హెచ్. గోపయ్య నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సిబ్బంది సంక్షేమ సంఘ ప్రతినిధి వర్గం పోయిన శనివారంనాడు షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి సంబంధించిన పార్లమెంటరీ సంఘాన్ని కలుసుకుని విపులంగా చర్చలు జరిపినట్టు సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. హెచ్. గోపయ్య విలేకరులకు తెలిపారు.

ప్రతినిధివర్గం ప్రభుత్వోద్యోగాలలో నియామకాలు, ప్రమోషన్ల విషయంలో, ప్రమోషన్ దశలో కేటాయింపుల నిబంధనను పాటించకపోవడం వల్ల గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. విపులమైన, సమగ్రమైన విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించింది. పార్లమెంటరీ సంఘం వారి విజ్ఞప్తిని సావధానంగా విని తగు చర్య తీసుకోవడానికి హామీ ఇచ్చింది.

విజ్ఞప్తిపత్రంలోని విషయాలు:—

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగలకు ఉద్యోగాల కేటాయింపు నిబంధనను మొట్టమొదట వారిని ఉద్యోగంలో చేర్చుకునేటప్పుడు మాత్రమే పాటిస్తున్నది. కాని ఒక తరగతి నుండి మరో తరగతికి ప్రమోషన్ ఇచ్చేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనను ఎంతమాత్రం పాటించడంలేదు. పై అందువల్ల షెడ్యూల్డ్ తెగలవారు ఎన్నాళ్ళయినా ఆ ఉద్యోగంలోనే ఉండిపోతున్నారు. అందువల్ల ప్రమోషన్ల లాలూకు ప్రతి ఘట్టంలో అన్ని తరగతుల ఉద్యోగాలలో ఈ నిబంధనకు విధిగా పాటించేట్టు రాష్ట్ర ప్రభుత్వానికు ఆదేశాలు జారీ అయ్యేట్టు చూడాలి.

కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్, ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్లు ప్రకటించే ఉద్యోగాలకు సాధారణంగా అనుభవం ఉండాలని కోరారు. ఉద్యోగం చేరే అవకాశం ఇవ్వకపోతే అనుభవం సంపాదించడం సాధ్యంకాదు కాబట్టి షెడ్యూల్ తెగల అభ్యర్థుల విషయంలో ఈ నిబంధనను సడలించడం గురించి ఆలోచించాలి.

రాష్ట్ర ప్రభుత్వంలోని ఇంచు మించు అన్ని శాఖలలో, ప్రభుత్వరంగ సంస్థలలో, చట్టబద్ధమైన సంస్థలలో, కంటోన్మెంట్‌లలో గిరిజన ప్రాతినిధ్యం పూర్తిస్థాయిలో లేదు. ఇదివరలో జరిగిన అన్యాయాన్ని తొలగించడానికి వెనకటి ఖాళీలన్నిటినీ భర్తీ చేసేందుకు ప్రత్యేకంగా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు ప్రత్యేక నియామకాలు జరపడం అవసరం.

ఏటా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయింపబడిన ఖాళీలు కొన్ని మురిగిపోతున్నాయి. ఇందుకు తగు అర్హతలుకల అభ్యర్థులు లభించన్న సాకు చెబుతున్నారు. మొదట అభ్యర్థులను ఎంపికచేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తే వారు సమర్థంగా పని చేయగలరు.

ఇటీవల తెలంగాణా ప్రాంతానికి చెందిన బంజారాలు, యానాదులు, ఎరుకలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చారు. అందువల్ల కేటాయింపుల శాతాన్ని నాలుగు శాతం నుండి ఏడు శాతానికి పెంచడం అవసరం.

షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు ఉద్యోగాలలో చేరడానికి వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచుతున్నారు. అంటే వారి సర్వీసు కాలం ఐదు సంవత్సరాలు తగ్గిపోతున్నది. కాబట్టి వారి సరవీ విరమణ వయస్సును ఆ మంతు పెంచాలి.

నాన్ షెడ్యూల్డ్ తెగలకు కూడా చదువు, ఉద్యోగాలలో కేటాయింపులు జరగాలి.

రాష్ట్ర పబ్లిక్ సర్వీసుకమీషన్‌లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యానికి తక్షణావకాశాన్ని కలిగించాలి.

షెడ్యూల్డ్ తెగల సిబ్బంది సంఘాలను గుర్తించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేయాలని ప్రతినిధివర్గం పార్లమెంటరీ సంఘాన్ని కోరింది.

మేఘాలయ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

షిల్లాంగ్, డిసెంబరు 20. మేఘాలయలో 26 రోజుల క్రితమే అధికారంలోకి వచ్చిన కెప్టెన్ విలియంసన్. సాంగ్మా నాయకత్వంలోని కాంగ్రెస్ మంత్రివర్గం మీద వచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని రాష్ట్ర శాసన సభ నోటి వోటుతో తిరస్కరించింది. ప్రతిపక్ష నాయకుడు శ్రీ బి. బి. లింగో దీనిని ప్రతిపాదించారు.

తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ, చర్చ పరిపాలన లోని లోపాలకేపరిమితమైతే ఉంటే బాగుండేదని కెప్టెన్ సాంగ్మాఅన్నారు. అఖిల పక్ష కొండ జాతుల సమావేశంకాంగ్రెస్ కలసి పోవడాన్ని గురించి ఈ చర్చలో ప్రస్తావించడం సరికాదన్నారు. కాంగ్రెస్‌లో చేరితేనే ప్రజలకు బాగా సేవ చేయడం సాధ్యమని, గిరిజనుల ప్రత్యేక నాగరికతను పరి రక్షించడం కూడా అందులోనే సాధ్యం కాగలదని చెప్పారు

ఆర్థికకార్యక్రమం అమలులో యువజనకాంగ్రెస్ సాహసం

(స్వకీయ విలేఖరి)

మిర్యాలగూడా, డిసెంబరు 19: పరిజనుల భూమిని స్వాధీనం చేసుకుని మక్కటం రెడ్డి మహారాజులుగా ఏలుతున్న భూస్వాములపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పోరాటం సాగిస్తున్నారు. తమ మిత్రపాలన (రాయపాలెంలోనూ) అనే కుగ్రామం వుంది. అక్కడి ప్రజలు వెట్టి చాకిరీకి వ్యతిరేకులు. అక్కడున్న భూస్వాములు అత్యవసర పరిస్థితిని లెక్కచెయ్యకుండా 20 సూత్రాల పథకం వెలుగు ప్రజలపై ప్రదర్శించుకుండా మీసంమీద చేలువేసి పెత్తనం సాగిస్తున్నారు.

పరిజనులకు చెందిన బంధువులు భూమిని పలుగురు పెత్తందార్ల హస్తగతం చేసుకున్నారు. భూమిని దున్నుకోడానికి పోయిన హరిజనులను కర్రలు, చేతులు విరగగొట్టి ప్రతాపం చూపించారు.

అక్కడి ప్రజలు అన్యాయాలను కళ్లతో చూడటమేకాక, నోటితో చెప్పుకోలేని అమాయకులు, అనక్షరులు.

ఈ విషయం యువజన కాంగ్రెస్ వారికి చూచాయగా తెలిసింది. శాసన సభ్యుడు శ్రీ తిప్పన కృష్ణారెడ్డి నాయకత్వంలో వెంటనే రంగంలోకి దుమికారు.

భూమి పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకున్నారు. భూస్వాములనుండి భూమి స్వాధీనం చేసుకుని, న్యాయంగా చెందవలసిన వారికి అప్పగించారు. దగ్గరవుండి భూమిని దున్నించి వారికి పెత్తందార్లవల్ల కలిగే హాని ఏదీ వుండదని హామీ చ్చారు.

ఇదిలావుండగా యువజన కాంగ్రెస్, అన్నారం సత్యదార్థ—యువజన కాంగ్రెస్ సంఘాలకు చెందిన కార్యకర్తలు శ్రీయుతులు ఎం. డి. ఖాసిం డి. దాగా నాయక్, కె. గోపాలరెడ్డి, హుస్సేన్ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం గావించారు.

సంజయ్ పర్యటన: స్వాగత సత్కారాలు

ఖమ్మం, డిసెంబరు 19: శ్రీ సంజయ్ గాంధి ఈ నెల 25 న ఖమ్మం జిల్లాలో పర్యటించుచున్న సందర్భంగా వారికి ఘనమైన స్వాగత సత్కారాలు ఇవ్వడానికి ఏర్పాట్లు జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు బి. జలగం ప్రసాదరావు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పై. రంగారెడ్డి ప్రత్యేకంగా చూసున్నారు.

కొత్తగూడెంలో జరిగే బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించింది. పార్లమెంటరీ సంఘం వారి విజ్ఞప్తిని సావధానంగా విని తగు చర్య తీసుకోవడానికి హామీ ఇచ్చింది.

బ్రెజ్నెవ్‌కు ఆర్డర్ ఆఫ్ లెనిన్ బహూకరణ

మాస్కో, డిసెంబరు 20: పార్టీకి, దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్‌ను ఆదివారంనాడు అత్యున్నతమంగా గౌరవించడం జరిగింది. ఆయన 70 వ జన్మదినోత్సవ సందర్భంగా ఈ సన్మానం ఏర్పాటైంది.

ఆర్డర్ ఆఫ్ లెనిన్ బిరుదును, సోవియట్ వీరుడుగా "గోల్డ్ స్టార్"ను, బంగారు ఖడ్గాన్ని ఆయనకు రష్యా అధ్యక్షుడు శ్రీ నికోలాయి పొడ్గార్నీ యంగా బహూకరించారు.

ఈ సన్మానసభకు సోవియట్ నాయకులు, సోషలిస్టు దేశాల ప్రభుత్వాల, పార్టీల అధినేతలు హాజరైనారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 20: ఒరిస్సాలో క్యామానికి గురయిన ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేట్టవలానిగాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రు. 5 లక్షలు మంజూరు చేశారు.

అమెరికన్ నాయకులకు, అధికార్లకు దక్షిణకొరియా రాయబారి లంచాలు

ఉద్యోగాలు పోయిన తాత్కాలిక సిబ్బంది: ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

కర్నూలు, డిసెంబరు 19: కర్నూలు జిల్లాలో ఒక సంవత్సరం మొదలుకొని ఆరేళ్లవరకు పనిచేస్తున్న 246 మంది తాత్కాలికోద్యోగులకు ఉద్యోగాలు పోయాయని తెలుపుతూ కర్నూలుజిల్లా ఎన్. జి. ఓ. సంఘం కార్యదర్శి శ్రీ జి.ఎం. కాశీవిశ్వనాథం ముఖ్యమంత్రికి ఒక దరఖాస్తు పెట్టుకున్నారు. మొత్తం 595 ఖాళీలున్నాయని, కాని వీరు ఎంపిక కాలేదని ఆయన తెలియజేశారు. వీరిలో కొందరికి ఇకమీదట బ్లిక్ సర్వీసుకమీషన్ చేసే పెక్షన్లకు వయస్సు దాటిపోయిందని, ఎక్కువ అర్హతలున్న, అంగవికలురైన మాజీ సైనికులు ఎంపిక కాలేదని ఆయన చెప్పారు. వీరికి పెళ్లిళ్లు జరిగాయి. పిల్లలు కూడా ఉన్నారు. ఆఫీసు పనివేళకు కుర్చీలు లేవని తెలుసు. తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలలో తాత్కాలికోద్యోగులను ఎంపికచేయడం జరిగింది. సెలక్షన్‌కు నిర్ణయించబడిన గడువును సవరించకుండా ఇంకా పొడిగించాలని, తాత్కాలిక సిబ్బంది పడిగించాలని, తాత్కాలిక సిబ్బందికి సరళీకరణ కమీషన్‌కు అప్పగించాలని శ్రీ కాశీవిశ్వనాథం విజ్ఞప్తి చేశారు.

న్యూయార్క్, డిసెంబరు 20: అమెరికా కాంగ్రెసు సభ్యులకు లంచాలు ఇచ్చినట్టు చెప్పబడుతున్న ఒక దక్షిణ కొరియా వ్యాపారస్థునితో పూర్తిగా సహకరించవలసిందిగా దక్షిణ కొరియా అధ్యక్షుడు ఇక్కడి దౌత్య కార్యాలయానికి ఉత్తర్వులు సంపినట్లు తెలియజేశారు.

"కవర్లు జేబులోనా, చేతిపెట్టెలోనా పెట్టుకుంటూ నేనుచూశాను. ఏం చేస్తున్నారని అడిగాను. కవర్లు రాజధానిలో అందజేయాల్సి వుందని ఆయన జవాబిచ్చారు. దక్షిణ కొరియా కేంద్ర గూఢచారి వ్యవస్థ అధికారులు అమెరికా ప్రభుత్వ అధికారులను వశంకుబడి సంపాదించేందుకుగాను దౌత్య కార్యాలయ సిబ్బందికి సహకరించడం కూడ గమనించాను".

"అమెరికన్ నాయకులను ముఖ్యంగా కాంగ్రెసు సభ్యులను లోబరచుకోవడానికి కొనెయ్యడానికి అథికారులూపొందించబడ్డాయి"

కాంగ్రెసు సభ్యులు ఇలా రకరకాలుగా లంచాలు పుచ్చుకుంటున్నారంటూ చేయబడిన ఆరోపణలపై క్షుణ్ణమయిన దర్యాప్తును ఆమోదించే విషయమై కాంగ్రెసు వచ్చే నెలలో నిర్ణయం చేస్తుంది.

కాంగ్రెసు సభ్యులకు లంచాలిచ్చి ఘనంగా వారికి విందులు, వినోదాలు ఏర్పాటు చేయించినట్లు చెప్పబడుతున్న పార్క్ టాంగ్‌సన్ అనే కొరియన్ వ్యక్తిని ప్రస్తావనగల ఒక లేఖను తమ రాయబారి తమకు చూపినట్లు కూడా శ్రీ శీ చెప్పారు. అది దక్షిణ కొరియా అధ్యక్షుని స్వదస్తూరీలో వున్నదేనన్నారు.

"నోటాడండి. పూర్తి సహకారం పార్క్ టాంగ్—సన్‌కు ఇవ్వండి" అని అందులో వ్రాయబడినట్లు చెప్పడించారు.

పత్రికాలు తప్పిన గూడ్సువాగను

ఈ అంతరాయం వల్ల 17 వ తేదీ ఉదయం ద్రోణాచలం పోవలసిన రైళ్లకు ఆరుగంటలు ఆలస్యమైంది. ప్రయాణీకులు బస్సులో పయాణం చెయ్యవలసి వచ్చింది.

రైల్వే అస్థిపంజరం ఎక్కువ నష్టం వాటిల్లలేదు ఆధికారులు వెంటనే రైలు మార్గాన్ని సరిచేశారు. స్వ. వి.

నగర వార్తలు

నగరంలోని వార్తా పత్రికల సిబ్బంది హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకారబాంకు రు. 2,58,280 రూపాయల మేరకు మంజూరు చేసిన రుణాలను బాంకు వర్సస్ ఎన్‌వార్డ్ శ్రీ పి. నరసింహారెడ్డి మంగళవారం సంపిణీ చేస్తారు. విశాల హైదరాబాద్ వార్తా పత్రికా సిబ్బంది సహకార సంఘం ఆధ్వర్యాన సాయంత్రం 5—30 గంటలకు సంఘ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి బాంకు కార్యదర్శి శ్రీ రామకృష్ణారెడ్డి హాజరవుతారు. శ్రీ బి. నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహిస్తారు.

ఇంధన వాయువు రవాణావినియోగం

ప్రణాళికా సంఘం సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 20: బొంబాయి తీరం ప్రాంతాలలో ఇంకా దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉత్పత్తి అయ్యే అదనపు ఇంధన వాయువును రవాణా, వినియోగాన నిమిత్తం స్వల్ప, దీర్ఘకాలిక పథకాలను రూపొందించడానికి ఉన్నతస్థాయి సంస్థలవర్గ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రణాళికా సంఘం సూచించింది

1976 ఆఖరుకు దేశంలో 2328.8 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఇంధన వాయువును ఉత్పత్తి చేయవచ్చని పరిశీలనలో తేలినట్టు ప్రణాళిక సంఘం పేర్కొంది. చమురు, ఇంధనవాయువు అభివృద్ధి పరిధిని ఉన్నత స్థాయిలో సాగుతున్నందున, రాబోయే కొద్ది సంవత్సరాలలో ఇదనపు వాయువు ఉత్పత్తి బాగా పెరుగుతుంది.

ఈ ఉన్నత స్థాయి సంఘం తీర ప్రాంతపు చమురు, ఇంధన వాయువుల ఎరువులు, పెట్రో—కెమికల్ పరిశ్రమలకు ఉపయోగించే అవకాశాలకూడా పరిశీలించాలని ప్రణాళికా సంఘం కోరింది. విద్యుదుత్పత్తి, పరిశ్రమల, నివాస ప్రాంతాలకు గనులకు వాడటం చేసే అవకాశాలకూడా ఆ సంఘం కనుగొనవలసి వుంటుంది.

అనంతపురం జిల్లాలో బావులకు రు. 25 లక్షలు

అనంతపురం, డిసెంబరు 19: ఈజిల్లాలో కరువు సమస్య నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వము కేటాయించిన రూ. 68 వేల లక్షలలో 25 లక్షలు మంచినీటి బావులకు, కమ్యూనిటి బావులకు, 25 లక్షలు తక్కువ జుణాలకు విడుదలచేసామని జిల్లా కలెక్టర్ కె. యస్. శర్మ తెలిపారు. బైరవనిత్ప ప్రాజెక్టు క్రింద కాలువలను రిపేరు చేయుటకు 3 వేలరక్షలు, మరికొన్ని పనులకు 15 లక్షలు మునుపే విడుదల చేసామన్నారు. స్వ. వి.

బొంబాయి, డిసెంబరు 20: హర్యానాలో ఎమర్జెన్సీ ప్రకటించాక ఇప్పటి వరకు ఒక్క వర్తకుడు కూడా 'మీసా' క్రింద అరెస్టు కాలేదని ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ గుప్త చెప్పారు.

భారత్ వాణిజ్య మండలి స్థాగతానికి సమాధాన మిస్తూ తమ రాష్ట్రంలో ప్రభుత్వానికి వాణిజ్య పారిశ్రమల వర్గాలకు ఎంతో చాలావరకు సద్భావ సంబంధాలు ఏర్పడివున్నవని తెలిపారు. వర్తకులు వీలయినంతవరకు ప్రభుత్వానికి సహకారం ఇస్తూనే వున్నట్టు స్పష్టం చేశారు.

అని ఆయన అన్నారు. పుడు వారు కాంగ్రెస్ సామాజ్య వాదులతో చేతులు కలుపుతోందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :—

రాజా—శాంతి, కమల్, శోభన్, అలంకార్, శృంగార లీల— వెంకటేశ్, రీగల్, చిత్రాంజలి, సుందరి మరోపేరు:—బసంత్, రాజేశ్వర్, ప్రేమలీలలు— దీపక్ (ప్రచండవీరుడు—మీరా, అంజలి. డేవుడే గెలిచాడు.—ప్రభాత్, ఆజంతా, తూర్పు పడమర— సంగం, సెలెక్ట్, భలేదొంగలు— సుందర్శన్ 35 మొనగాడు—జగత్ చదువు సంస్కారం— శారద, అమెరికా అమ్మాయి— సుందర్శన్ 70, పారిజాత, రామరాజ్యంలో రక్తపాతం— విజయలక్ష్మి, అన్నదమ్ముల అనుబంధం— అమర్, నేరం నాది కాదు ఆకలిది—స్వామి, అల్లుడొచ్చాడు— అప్పర, అంతులేని కథ—కల్పన, కిరాతకుడు — సత్య. భక్త నన్నప్ప—బాలజి

హిందీ:— మా—రామకృష్ణ 35 కాస్, అల్కా, టివోలి, స్కైలైన్, సంకల్ప్—ఆలోక్, ప్రశాంత్, జాలీనోట్— పాలెస్ చిత్‌చోర్—సంగీత్, ఆశా రంగీలా తన్—లత, మినర్వా, జైసంతోషిమా—క్రిష్ణ, బదలా — సాగర్ జానీ మేరానామ్— రహస్యమహల్, మేరాగావ్ మేరాదేశ్— శ్రీశాయి, ఫకీరా— నవరంగ్, మనోహర్— యాకుత్‌మహల్, నోబుల్ దొ అంజాసే—విక్రాంతి, మనోహర్, జైరాగ్—రాయల్, హేరాఫేరి—జమ్మద్, ఆ బీతి—దిల్‌షాద్, షోలే—రామకృష్ణ 70, ఏరోసే బడ్‌కర్ ఏక్—ప్రకాశ్ అమీర్‌గరీ—సుధ.

ఇంగ్లీషు :— ఎన్‌టర్ ది డ్రాగన్—శ్రీనివాస 35, 11 హారో హౌస్—నటరాజ్, ది టెన్ కమాండ్‌మెంట్స్— ప్రజా, స్టడీఫర్ బెటర్—లైట్‌హౌస్. దర్శి మారి క్రేజీ లారీ—డ్రీంలాండ్. ది సెండ్‌ఆఫ్ న్యూజిక్—లిబర్టీ.

ఉదయం సినిమాలు

తెలుగు :—

చంద్రజిత్—మీరా, బ్రహ్మచారి—సంగం, సత్తెకాలపు సత్తెయ్య—సుందర్శన్ 35, చిరంజీవులు— రాజేశ్వర్, ప్రచండ వీరుడు—సుందర్శన్—70, గుండమ్మ కథ—శాంతి, ఇద్దరు మొనగాళ్ళు—సాగర్, అమాయకురాలు—ప్రభాత్, హనూరి మొనగాళ్ళు—వెంకటేశ్, అడవిదొంగలు—దీపక్, గాంధి పుట్టిన దేశం—కల్పన, ఆత్మబలం—దిలీప్ మహల్, కంచుకోట—కమల్, నాగు చవితి—బాలాజి, తులాభారం—విజయలక్ష్మి, డబ్బుకు లోకం దాసోహం—అప్పర, కత్తుల రత్తయ్య—మినర్వా, సిపాయి చిన్నయ్య—అంజలి, ఆత్మబంధువు—శోభన, దేశమంటే మనుషులు—అలంకార్, పసివాని పగ—నోబుల్, ఆడవాళ్ళు అనవించలు—నరాష్,

హిందీ :—

బాల—స్కైలైన్. పాకెట్‌మార్—ఆలోక్, ప్యార్‌కారిస్తా—జంతా. చుపా రుస్తుం—పాలెస్, భాయి భాయి—దిల్‌షాద్, నేస్ కహీ—జమల్, దిల్ దివానా—ప్రశాంత్, రాస్తేకా పత్థర్—జమ్మద్, అబ్కీ రాజా ఖబర్—బడ్‌రంగ్, యువ్వన్—నటరాజ, ఆఖరిదావ్—విక్రాంతి, కాగజ్ కీనావ్—రాయల్. సాజిష్—క్రిష్.

ఇంగ్లీషు :—

ది ఇన్‌వెన్సిబుల్ మ్యాన్—సంగీత్, టిటిటీ ఈజస్టిల్ ప్లెసెస్—లత,

శ్రద్ధాంజలి



శ్రీమతి కరణం నాగరత్నమ్మ

ప్రకాశంజిల్లా తిమ్మసముద్ర గ్రామ వాస్తవ్యురాలు శ్రీమతి కరణం నాగరత్నమ్మగారు చీరాల రవి నర్సింగ్‌హోమ్‌లో డి. 9—12—76 గురువారము స్వర్గస్థులైనారు. వీరి వయస్సు 71 సం. లు. వీరు గొప్ప దాతలు. ఒంగోలు పట్టణమున 1972లో తమ అల్లుడు, కూతురు పేర్లతో స్థాపించబడిన "వెలిది వెంకటేశ్వర్లు అండ్ మంగమ్మ" కళాశాలకు రు. 1,50,000లు విరాళము యిచ్చి కళాశాల వ్యవస్థాపకులైరి. ఈమె కుమార్తె కీ. శే. మంగమ్మగారు కూడ ఈ కళాశాలకు రు. ఒకటిన్నర లక్షకు పైన ధనమును యిచ్చుటయే గాక తమ యావదాస్తిని "కరణం రామయ్య అండ్ నాగరత్నమ్మ ధర్మ సంస్థకు" సంక్రమింపజేసి విద్య వైద్య పదుపాయములు, పేద విద్యార్థులకు సహాయము వగయిరా ఆశయములు గలిగి ఆ సంస్థకు వ్యవస్థాపకురాలైనారు. శ్రీమతి నాగరత్నమ్మగారు, కీ. శే. వెలిది వెంకటేశ్వర్లు, క్రీ. శే. మంగమ్మగార్లు తమ స్వగ్రామమైన తిమ్మసముద్రమున్నందు ఉన్నత పాఠశాల నిర్మాణమునకు రు. 10000 విరాళము, రెండు ఎకరముల భూమిని యిచ్చిరి. శ్రీమతి నాగరత్నమ్మగారు తమ యావదాస్తిని "శ్రీ కరణం రామయ్య అండ్ నాగరత్నమ్మ ధర్మ సంస్థ" తిమ్మసముద్రంకు సంక్రమింపజేసిన మహాదాన్యురాలు. ఈమె తన కుమార్తెతోపాటు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమున కుటీరము, వినాయకేశ్వరమున గది నిర్మించి భక్తి ప్రకటించిన భక్తురాలు. స్త్రీసంక్షేమము కొరకు పేటపాలెంలోని. దేశాయిపేటనందు ప్రమాత కేంద్రమును, విద్యార్థుల ఉపయోగార్థము విజయవాడ 'అయోల' కళాశాల హాస్టలు గదులు కట్టించి తమ సంఘ సేవా తత్పరతను తెలిపిరి. వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసిందిగా భగవంతుని ప్రార్థించుచు శ్రద్ధాంజలి ఘటించుచున్నాము. ఇట్లు

వెలిది వెంకటేశ్వర్లు & మంగమ్మ కళాశాల

పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, ప్రిన్సిపాలు, అధ్యాపక, అధ్యాపకేతరసిబ్బంది అండ్ విద్యార్థిపీ, విద్యార్థులు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయితీరాజ్ విగ్జిక్యూటివ్ యింజనీరుశారి కార్యాలయము

ప. గో. జిల్లా, ఏలూరు.

టెండరు నోటీసు 21/76-77 తేది 3-12-76

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై ఎగ్జిక్యూటివ్ యింజనీరు, పంచాయితీరాజ, ఏలూరు వారిచే సీలు వేసిన టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్ద నుండి కోరబడుచున్నవి. టెండర్లు 6—1—77 తేది సాయంత్రము 4 గంటల వరకు తీసికొనబడును. అదే రోజు గం. 4.15 వి. లకు టెండర్లు పంచాయితీరాజ ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారిచే గాని, వారిచే నియమింపబడిన వారిచే గాని తెరువబడును.

టెండరు ఫారములు కొరకు ధరఖాస్తులు కంట్రాక్టర్ల నుండి 30.12.76 తేది సాయంకాలము గం. 4.30 వి. వరకు తీసుకొనబడును. సదరు పని తాలూకు టెండరు డాకుమెంట్లు ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారి కార్యాలయం నుండి తేది 3.1.77 మరియు 4.1.77 తేదీలలో ఆఫీసు పని చేయు వేళలందు పొందవచ్చును. టెండరులోని యితర షరతులకు ఆఫీసు పనిచేయువేళలందు తెలిసికొనవచ్చును.

వ.నెం.	పనియొక్క వివరము	ప్రథమ ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూల్ ఖరీదు	పేట్టు బాట్టు
1.	తేతలి నుండి మునివల్లి రోడ్డులో 2/4నుండి 8/0 కి.మీ. వరకు తారువేయుట	రూ. 2250	6 నెలలు	రూ.పై 25.00	రూ.పై 0—75
2.	మల్లవరము సమీపమునందు పాముల కాలమీదుగ వంతెన నిర్మాణమునకు	5500	1 సంవత్సరము.	100.00	5—00
3.	ఆకీవీడు వద్ద వి.డబ్ల్యు.ఎస్. పథకమునకు డిస్ట్రిబ్యూషన్ సిస్టము నిర్మాణము చేయుట	7500	1 సంవత్సరము	25.00	0—75
4.	కె. ఎస్. రోడ్డు నుండి సత్యారావేశ్వరము టు మాము డూరు గ్రామము కలుపు రోడ్డు 0/0 నుండి 4/0+340 కి. మీ. మెటలు వేయుట.	5000	9 నెలలు	25.00	0—75
5	మారుటేరులో సాంద్ర వ్యవసాయకేంద్రములో రైతు నిలయమునకు భవన నిర్మాణం	4000	9 నెలలు	25.00	0—75
6.	మారుటేరులో గల సాంద్ర వ్యవసాయ పథకమునకు విత్త సముల విలువచేయు గోదాముల నిర్మాణము.	5000	9 నెలలు	25.00	0—75
7.	అత్తిలిలో షెడ్యూలు కులముల బాలికల వసతిగృహ నిర్మాణము.	1875	9 నెలలు	25.00	0—75
8.	వెంకయ్య—, వయ్యేరు కాల్వ మీద మెట్లు 16/0—1 దగ్గర వంతెన నిర్మాణము [మిగిలిన పనికి]	5000	1 సం.రం	25.00	0—75

(సం) వి. సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ యింజనీరు
పంచాయితీరాజ, ఏలూరు.

గ్రామాల్లో ఆరోగ్యసదనాలు: వైద్యులకు భావే సలహా

పౌనార్, డిసెంబరు 20 దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి అక్కడి ప్రజలకు వైద్య సౌకర్యాలను కలిగించడానికి 'ఆరోగ్య సదనాలు' నెలకొల్పాలని ఆచ

ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి వాడవాడల నుంచి అందిన విరాళాలు

హైదరాబాదు, డిసెంబరు 20 : ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి 18—వరకూ మొత్తం రూ. 34,57,970—83 అందాయి. 16, 17 18 తేదీలలో అందిన కొన్ని మొత్తాలు :

మెడికల్ ఆఫీసర్ ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి, మార్కాపూర్, రు. 110. యువజనకాంగ్రెస్ సంస నారాయణపూర్, నల్గొండ జిల్లా రు. 216. శ్రీ పి. పరమేశ్వరరావు, సీనియర్ అడ్వకేట్, సుప్రీంకోర్టు, సీనియర్ ఫెలో, ఆంధ్రప్రదేశ్ కొత్త ఢిల్లీ, రు. 1, 101. శ్రీ ఎ. ప్రభాత్ కుమార్, ప్రిన్సిపాల్, యు. యు. ఆర్ట్స్ కళాశాల, జోగిపేట రు. 550. ప్రసిడెంట్, జ్యోతిబాగ్ కాలనీ యువజన క్లబ్, రు. 370. శ్రీ కె. గోపాలవాయుడు (ఎం. ఎల్. ఏ. పగిరి) రు. 1.116 ప్రసిడెంట్, యాకుత్ పురా సహకారస్టోర్సు మహిళ సూపర్ బజార్, యాకుత్ పురా రు. 5000. శ్రీ పి. రామచంద్ర చార్య, లింగం పల్లి, హైదరాబాదు రు. 200 శ్రీ పి. శాంత కుమార్, ప్రొప్రైటర్, శాంతి మహల్ టాకీస్, తాండూరు—థియోటరు సిబ్బంది రు. 26.

ప్రెసిడెంట్, రిక్రియేషన్ క్లబ్, వైన్ జియాంజీ, హైదరాబాదు రు. 235 శ్రీ ఎమ్. వి. చవన్, డ్రగ్ కంట్రోలు అధికారి, హైదరాబాదు సిబ్బంది తరపున రు. 755. శ్రీ టి. కృష్ణారెడ్డి (ఎమ్. ఎల్. ఏ.) రు. 8,589—10. శ్రీ ఎస్. వెంకటయ్య ఎం. ఎల్. ఏ. రు. 300, శ్రీ చిట్టబోయిన వీరప్ప యాదవ్, ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ రు. 125. విజాగపటం జిల్లా గజెటెడ్ అధికారులు నాన్ గజెటెడ్ అధికారులు, వాల్తేరు తరఫున ఉద్యోగులు (ఒకరోజు వేతనం) రు. 71,000 ప్రెసిడెంట్ విజాగపటం మర్చెంట్ సంఘం, విజాగపటం రు. 10,033, ప్రెసిడెంట్ విజాగపటం కంటోన్మెంట్ తమిళ ప్రజల సంఘం విజాగపటం, రు, 9,000 వర్కస్ ఇన్‌చార్జి, విజాగపటం సహకార చక్కెర ఫ్యాక్టరీ, విజాగపటం, రు, 8,000, ఎక్సైజ్ కాంట్రాక్టర్ విజాగపటం జిల్లా రు. 6, 617, గ్రామాధికారులు, విజాగపటం జిల్లా రు. 5, 541. విజాగపటం సీడ్ జనరల్ మర్చెంట్స్ సంఘం, విజాగపటం రు. 1116. విజాగపటం సీ అయిరిడీలర్స్ సంఘం, రు. 1, 500 మర్చంట్ సంఘం, విజాగపటం జిల్లా రు. 5,500 క్లాత్ మర్చంట్ సంఘం, విజాగపటం రు. 1, 151. విజాగపటం తాలూకా దేవధర దుకాణం డీలర్లు రు. 1,016. అర్మూరు తాలూకాప్రజలు రు. 9,667 లయన్స్ క్లబ్, బస్వాపుర, విజాగపటం జిల్లా రు. 555. చర్చి ఆఫ్ సౌత్ ఇండియా విజాగపటం రు. 225. విజాగపటం జిల్లా ప్రజలు రు. 1,423. 25. శ్రీ జి. మధుసూధన రెడ్డి ప్రెసిడెంట్, అర్మూరు సహకార భూమిలేఖా బ్యాంకు రు. 139.90 శ్రీ జి. వాసు సూదనరెడ్డి, ప్రెసిడెంట్ అర్మూరు సహకార భూమిలేఖా బ్యాంకు సామాని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంధ్ర ఉద్యోగుల ఒకరోజు జీతం, రు. 283. పేపర్ మిల్సు అశోక్ నగర్, హైదరాబాదు శ్రీ జి. మధుసూధన్ రెడ్డి, ప్రెసిడెంట్, బాదు రు. 50,000. శ్రీ ఎస్. లక్ష్మణ అర్మూరు సహకార బ్యాంకు (అర్మూరు చారి, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ అర్కాలజీ సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు) రు. 500. కొత్తపేట, (అర్మూరు తాలూకా (సంఘం తరపున) రు. 101, శ్రీ ఎస్. ఎస్. గ్రామస్థులు రు. 116. శ్రీ ఎ. గంగారాం మాథుర్ డైరెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తరపున రు. 1600. ఉస్మానియా వైద్యకళాశాల అధికారులు, సిబ్బంది రు. 1, 918. టి. బి. ఆసుపత్రి (అధికారులు, సిబ్బంది ఎర్రమన్జిల్ రు. 754. జ్వర ఆసుపత్రి, అధికారులు, సిబ్బంది, రు. 398. నిలోఫర్ ఆసుపత్రి, అధికారులు సిబ్బంది రు. 780. ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి అధికారులు, సిబ్బంది రు. 351. ఎస్. హెచ్. టి. ఐ. అధికారులు, సిబ్బంది రు. 161, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, అధికారులు, సిబ్బంది, రు. 11,116. రాష్ట్ర టి. బి. సెంటర్, అధికారులు, సిబ్బంది, హైదరాబాదు రు. 429.58.

శ్రీ కె. సోమేశ్వరరావు, ప్రొప్రైటర్, శ్రీ సాయిబాబ కెమికల్ ఇండస్ట్రీస్, జనరల్ నగర్ రు. 58. శ్రీ డి. ఎస్. వర్మ, ఐ. ఎ. ఎస్. కమిషనర్ అప్ లేబర్ రు. 60, కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ సంఘం, ఎల్లారెడ్డి రు. 84, ది యంగ్‌మెన్స్ సాంస్కృతిక సంఘం, దోర్నకల్ రు. 205., అధ్యక్షుడు పద్మశాలి యువకుల సంఘం, చిటుప్పల్లి రామన్నపేట తాలూకా రు. 51.21, శ్రీ ఎస్. మోహన్‌సింగ్ ముఖ్యమంత్రి ప్రైవేటు సెక్రటరీ కొలిపాక సీయస్, బొంబాయి తరపున రు. 101, శ్రీ భగవత్ పాటిల్, అదాయంగ్రామ సంస్థాదారు, తింకర్‌ధి, హైదరాబాదు రు. 100, శ్రీ రేవదేవి రాయదను, (గోవిందరావుపేట గ్రామస్థుల తరపున) ములుగు తాలూకా, వరంగల్ జిల్లా రు. 1051, శ్రీ ఆర్. ఎస్. సి. సోడియా, ప్రిన్సిపాల్, సహకార శిక్షణ. కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాదు (సిబ్బంది శిక్షణాధికారుల తరపున (రు. 575.)

రు. 8 వేలు విరాళం

కర్నూలు, డిసెంబరు 19 : ఇక్కడి ప్రభుత్వ ముద్రణాలయంలో పని చేసే 600 మంది ఉద్యోగులు కోవర్కర్స్ పని చేసి, ఆరోజు వచ్చే రు. 8000—లను ముఖ్యమంత్రి వరదనిధికి సంపులున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. థామస్‌రెడ్డి ప్రకటించారు.

షెడ్యూల్డుకులాలు, తెగల కమీషనరుగా శ్రీ శిశిర్ కుమార్ నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: ప్రముఖ సంఘ సేవకుడు, కార్యకర్తలయిన శ్రీ శిశిర్ కుమార్ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషనరుగా నియమించ బడ్డారు. శ్రీ కుమార్ ఈ పదవీ బాధ్యతలను స్వీకరించారు,

మిర్యాలగూడలో యువకులు నిర్మించిన "మిని రిక్రియేషన్ క్లబ్" ఏర్పాటుచేసుకున్నారు. సిబ్బన్నవారు క్లబ్ సభ్యులు. కూర్చున్నవారు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వకుమార్, పాండురంగారావు, కృష్ణశాస్త్రి, సాయిబాబా, సంపూర్ణాచార్, సురేష్, కనీనర్, పి. మధు.

జానపదుల హృదయాలను దోచుకున్న రామాయణం: యువభారతి సభలో ప్రసంగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20: వేదాలు, ప్రస్థానత్రయం, తరువాత రామాయణ భారత భాగవతాలు పవిత్రగ్రంథాలని కిన్నెర మాట. కాని జానపదులకు రామాయణమే అత్యంత పవిత్ర గ్రంథం. వనవాసం చేసిన కాలంలో శ్రీ సీతారాములు గోదావరి తటాన చాలాకాలం గడిపారు. గోదావరి గుండెల్లో, ఆ ఇరువురి కథల నెన్నిటినో దాచుకుంది. దాని ప్రవాహపు గలగల ధ్వనిలో తెలుగు జానపదులకు ఆ సీతారాముల కథలే వినిపిస్తాయి అని యువభారతి ఏర్పాటుచేసిన "రామాయణ సుధాలహరి" 4వ కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం ప్రసంగిస్తూ డా. బి. రామరాజు తెలియచేశారు.

జానపదులకు తెలిసినంతగా రామాయణం గురించి పండితులకు తెలియదు. వారు రామాయణ గాథలను అందలి వివిధ ఘట్టాలను పాటలుగా పాడుకుంటూ ఆనందించి తరిస్తారు. కేవలం సీతమ్మ గురించి పాడుకునే పాటలే వందలు. మగబిడ్డ పుడితే "రామా లాలి మేఘ శ్యామా లాలి, తామరసాదళనయినా దశరథ తనయా లాలి" అని, ఆడబిడ్డపుడితే "లాలి బంగరు బొమ్మ, లాలి ముద్దులగుమ్మ, లాలిసీతమ్మ" అని మన ఆంధ్రపురంధ్రులు జోలపాడటం పరిపాటి. సీతమ్మ గడియ, సీతారాముల వసంతలీల, వామనగుంటలాట. మున్నగునవి మన స్త్రీలు పాడుకోడం పరిపాటి. వారికి సీతారాములపై అంతటిభక్తి అని శ్రీ రాజా తెలుగు జానపద సాహిత్యంలో రామాయణ గాథలు పెక్కింటిని సోదాహరణంగా వివరించి జానపద రామాయణాల వైశిష్ట్యం తెలియ చేశారు.

తెలుగు రామాయణాలు గూర్చి కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రసంగిస్తూ గోనబుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణం తొలి తెలుగు రామాయణం అన్నారు. ఇది ద్విపదకావ్యమని, తరువాత మార్గపద్ధతిలో వచ్చింది భాస్కర రామాయణమని చెప్పారు. తెలుగులో అయ్యలరాజు రామభద్రుడు 'రామాభ్యుదయం', కట్టాసరద రాజు 'వరదరాజ రామాయణం' రఘునాథ రాయలు, రఘునాథ రామాయణం కూచి మంచి తిమ్మకవి 'అచ్చ తెలుగు రామాయణం', గోపీనాథం వెంకటపతి 'గోపీనాథ రామాయణం' వావిలకొలను సుబ్బారావు 'వాసుదాస రామాయణం, దానిపైన 'మందరం' అనే వ్యాఖ్య, జనమంచి శేషాద్రిశర్మ, 'శ్రీమద్రామాయణం', 'ధర్మసార రామాయణం, తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి 'రామకథామృతము' శ్రీ పాద కృష్ణమూర్తిశాస్త్రి 'శ్రీకృష్ణ రామాయణం', శీలం సుభద్ర 'సుభద్రా రామాయణం, చేబ్రోలు సరస్వతి 'సరస్వతీ రామాయణం', మానికొండ సత్యనారాయణ, 'మానికొండ రామాయణం, చిల్లర యోగానందకవి 'యోగానంద రామాయణం, తంగిరాల జగన్నాథ శర్మ 'జగన్నాథ రామాయణం, కొత్తపల్లి అచ్చయ్య 'దాశరథీ విలాసం, విశ్వనాథ సత్యనారాయణ 'శ్రీమద్రామాయణ కల్పవృక్షం' అనుపేర్లతో రామకథను పలు రకాల కల్పనలతో రచించారని అన్నారు. 'మొల్ల రామాయణం మరొకటి, తిక్కన రచించిన నిర్వచనోత్తర రామాయణం, కంకంటి పాపరాజు రచించిన 'ఉత్తర రామాయణం' కూడా ఉన్నాయన్నారు.

ఇవిగాక గోస్వామి తులసీదాసు రామాయణానికి, కంబరామాయణానికిఅనువాదాలు, ఎన్నో వచ్చాయని, వస్తున్నాయని ఆయన చెప్పారు. ఆయాకవుల రచనలలో కొన్ని ఉదాహరణలు వినిపించి వాటి ప్రాశస్త్యాన్ని రసస్ఫూర్తిని వివరించారు.

ఈ సందర్భంగా యువభారతి వెలువరించిన 'కాళిదాసు కవితా వైభవం 'సూరదాసు కవితా వైభవం' అను గ్రంథాలను ఇ. వి. రాంరెడ్డి ఆవిష్కరించి ప్రసంగిస్తూ రామాయణం చరిత్రాసమా, కల్పనా అనే మీమాంస ఉందన్నారు. వైష్ణవ సంప్రదాయం విస్తృతమయాకనే రామ, కృష్ణులు అవతార పురుషులుగా గుర్తింపబడ్డారని భావిస్తున్నామన్నారు. అవతారాలు జె. బి. ఎస్. హాల్డేన్ పరిణామవాదాన్ని నిరూపిస్తున్నాయన్నారు.

'రామాయణ సుధాలహరి' అను గ్రంథాన్ని శ్రీ గొల్లపూడి వేంకట రామశాస్త్రి ఆవిష్కరించారు. రాముడు విష్ణువు అవతారం అని భావిస్తానని చెప్పారు. ఢిల్లీలో యువభారతి శాఖ నారంభించి అక్కడి 50 వేల మంది తెలుగువారికి ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలుగు సాహిత్య వైశిష్ట్యం తెలుసుకునే అవకాశం కల్పించాలని సలహా ఇచ్చారు. ఆవిష్కరించిన 3 గ్రంథాలను గురించి శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం పరిచయవాక్యాలు పలికారు.

డా. పుల్లెల రామచంద్రుడు సభకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ దేశ ప్రజలకు ఏ కావ్యం ఎల్లకాలం ప్రభావితమౌతుందో అలాంటి కావ్యం మహాకావ్యంగా పరిగణించబడుతుందన్నారు.

సుధాసబాబు ప్రస్తావనతో సభ ప్రారంభమైంది. యువభారతి కార్యకలాపాలను దాని అధ్యక్షుడు శ్రీ భరిమెంటి కృష్ణమూర్తి వివరించారు. శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ధరలు తగ్గేందుకు ప్రభుత్వ చర్యలు: మిర్ కాశిం వివరణ

జమ్మూ, డిసెంబరు 20: వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను పెంచి దేశంలో ధరలు తగ్గేట్టు చూడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర పౌరసరఫరాల మంత్రి సయ్యద్ మీర్‌కాశిం ఆదివారం ఇక్కడ తెలియచేశారు.

ఇక్కడి ఆకాశవాణి కేంద్రంలో ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్రమ లాభార్జనపరులు, దొంగవ్యాపారులు, దొంగనిల్వలుచేసే వారిపై గట్టి చర్యలు తీసుకోమని రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని చెప్పారు.

పల్లినూనె బియ్యం ధరలు తేజీ; మిరప, బెల్లం తగ్గుముఖం

హైదరాబాదు, డిసెంబరు 20: ఈనెల 17వ తేదీతో అంతమయిన వారంలో కాయధాన్యాలు తృణధాన్యాలు, నూనెగింజల ధరలు ఈ క్రిందివిధంగా వున్నట్లు రాష్ట్రప్రభుత్వ మార్కెటింగు డైరెక్టరు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ధాన్యం: వరంగల్లు మార్కెట్‌లో కిలికి ధర రు. 99 నుంచి రు. 95 లకు పడిపోయింది. మన్నూరి ధర నిలకడగా రు. 93—50 పై. వున్నది. అక్కుల్లు రు. 84.

నిజామాబాదు వద్ద మచ్చులు ధర రు. 88 నుంచి రు. 91 లకు పెరిగింది. అక్కుల్లు ధర నిలకడగా వున్నది.

బియ్యం: హైదరాబాదులో కిలికి మొదటి రకంధర రు. 5 రెండవ రకం ధర రు. 7 పెరిగింది. మసూరి ధర రు. 6, రు. 12 చొప్పున పెరిగింది. అవగా రు. 227 నుంచి రు. 233 లకు, రు. 220 నుంచి రు. 232 లకు పెరిగింది.

జొన్న: హైదరాబాదులో తెల్లజొన్న ధర రు. 175 నుంచి రు. 177 లకు పెరిగింది. మనుపురంగు జొన్న ధర రు. 118 నుంచి రు. 115 లకు తగ్గింది. నిజామాబాదువద్ద తెల్లజొన్న ధర రు. 183 నుంచి రు. 178 లకు తగ్గింది.

నెజ్జ: హైదరాబాదు మార్కెట్‌లో ఇంచు మించు నిలకడగా రు 1(9 వున్నది.

గోధుమ హైదరాబాదు మార్కెట్‌లో బన్సిధర రు. 220 నుంచి రు. 210లకు షర్బతి ధర రు. 205 నుంచి రు. 200లకు తగ్గింది.

కాయధాన్యాలు: కందులు ధర హైదరాబాదు రు.165 వున్నది. నిజామాబాదులో రు.160—25 నుంచి రు. 168 లకు పెరిగింది వరంగల్లులో రు. 155 నుంచి రు. 160 లకు పెరిగింది.

హైదరాబాదులో మినుములు ధర రు 225 వున్నది.

పెసలు ధర హైదరాబాదులో రు.170, వరంగల్లు రు.141 వున్నది. నిజామాబాదులో రు. 160 నుంచి రు 139 లకు పడిపోయింది.

శనగలు ధర హైదరాబాదులో రు. 150 వున్నది. నిజామాబాదులో రు. 140 నుంచి రు. 123 లకు వరంగల్లులో రు. 152 నుంచి రు. 146 లకు పడిపోయింది.

నూనె విత్తులు: హైదరాబాదులో వేరుశనగ ధర రు. 240 నుంచి రు 260 లకు, వరంగల్లులో రు. 254 నుంచి రు. 273 లకు పెరిగింది.

ఆముదపు విత్తులు ధర హైదరాబాదులో రు. 256 నుంచి రు. 264 కు పెరిగింది.

నువ్వుల ధర హైదరాబాదులో రు. 480 నుంచి రు. 400 కు, వరంగల్లులో రు. 430 నుంచి రు. 419 లకు తగ్గింది.

సుగంధ ద్రవ్యాలు, పసుపు: హైదరాబాదులో మిరపకాయలు బోల్డ్ రకం ధర రు. 600 నుంచి రు, 580 లకు తగ్గింది.

హైదరాబాదులో పసుపు కొమ్ముల ధర నిలకడగా వున్నది

ఉలిపాయల ధర రు. 85, ధనియాలు రు.840, చింతపండు (గింజ లేని రకం) రు. 480

బెల్లం ధర హైదరాబాదులో రు. 240 నుంచి రు. 200 లకు (తాడేపల్లి గూడెం రకం) రు.185 నుంచి రు. 176 లకు (మెడక్ రకం) రు.205 నుంచి 185లకు (నిజామాబాద్ రకం) పడిపోయింది. నిజామాబాదులో మొటిరకం ధర రు. 183—75 నుంచి రు. 150—75 లకు, రెండవ రకం ధర రు. 179—25 నుంచి రు. 140.75 లకు పడిపోయింది.

నూనెలు: హైదరాబాదులో వేరుశనగ నూనె ధర రు. 730 నుంచి రు. 750 లకు పెరిగింది. ఆముదం ధర రు. 590 నుంచి రు. 610 లకు పెరిగింది. నువ్వుల నూనె ధర రు. 900 నుంచి రు. 940 లకు పెరిగింది.

చమురుధర పెంపువల్ల భారత్‌కు గట్టి దెబ్బ: మాలవీయ వ్యాఖ్య

బెంగుళూరు, డిసెంబరు 19 : చమురు ధర పెంపుదలవల్ల తమకు గట్టి దెబ్బ తగిలినట్లు భారత్ భావిస్తున్నదని, పెట్రోలియం మంత్రి డి. కె. మాలవీయ పేర్కొన్నారు. ఓపెక్ దేశాలు భారత్ తన భావాలను తెలియజేయగలదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఇక్కడ చెప్పారు.

జయంట్స్ ఇంటర్ నేషనల్ సంస్థ మూడవ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ చమురుధర పెంచడానికి నిశ్చయించుకుని ఓపెక్ సభ్య దేశాలు మన సమ్మతిని అడిగితే మేము కోరాలని ఆయన అన్నారు. కాని పెట్రోలు ధర పెంపుదల వల్ల భారత్‌కు గట్టి దెబ్బతగులుతున్నదని ఇప్పుడుగానే మన భావాలను వారికి తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

పెట్రోలియం ధర పెంపుదలపై ఓపెక్ సభ్య దేశాలలో అభిప్రాయ భేదాలున్నాయి. తాము వ్యాఖ్యానించాలిగిందేమీలేదని ఆయన అన్నారు.

ప్రభుత్వ అభిప్రాయం

చమురును దిగుమతి చేసుకొనే వర్ధమాన దేశాల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఓపెక్ ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే, చమురు ధరల పెంపుదల భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగలదని ఎదేశ వ్యవహారాలను మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇందుకు కొన్ని చర్యలను గురించి భారత్‌లో ఓపెక్ దేశాలు చర్చించాయని, కొన్ని నిర్ణయాలు జరిగాయని ఆయన అన్నారు.

చమురు ధర పెంపుపై తాంబరం పూర్తుకంగా వ్యాఖ్యానించడానికి ఈ నిర్ణయాల వివరాలకోసం ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

'సి. పి. ఐ. మాటలకు అర్థాలే వేరులే'

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : మితవాద కమ్యూనిస్టుపార్టి ఉపయోగించే 'సామ్రాజ్యవాద వ్యతిరేకులు, అభివృద్ధి నిరోధకులు, పాసిస్టు వ్యతిరేకులు, పాసిలిస్టులు' అన్న పదాలకు అర్థాలను వివరిస్తూ కొందరు మేధావులు నిన్న ఇక్కడ ఒక ప్రకటన చేశారు. ఆ అర్థాలు అవి :

"సామ్రాజ్యవాద వ్యతిరేకులు" అంటే 1942లో బ్రిటిష్‌వారికి తోడ్పడిన వారు, "పాసిస్టు వ్యతిరేకులు" అంటే 1967లో జనసంఘంతో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని పాల్గొన్నవారు. "అభివృద్ధి నిరోధకులు" అంటే శ్రీ రాజీవ్ గాంధీ రోజులలాగా చేస్తున్నట్లు ఒకటి చెప్పడం, దాని మీద ఇతరుల అభిప్రాయాలు (ఓపినియన్) కోసం ఎదురు చూడడం, ఆ తరువాత స్టేటు పీరాయిం కడం చేసేవారు. "సమవిష్టి" అంటే ప్రకటనలను గురించి, ప్రజాజీవులను గురించి మాట్లాడుతూ, వీ పనీ చెయ్యకుండా, సంపదను శోషించడం, ప్రజాజీవుల కష్టంపై బతికేవారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు వక్తవ్యాలన్ని వివరిస్తూ, సమంటుపునకు ప్రచురిస్తే తమలాంటి మేధావులు అజా తజాగా విషయాలు తెలుసుకొనగలుగుతారని ప్రకటనకర్తలు పేర్కొన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం తాత్కాలిక అధ్యక్షుడు ప్రొఫెసర్ దేవేంద్రకుమార్, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల కాంగ్రెస్ కన్వీనరు ప్రొఫెసర్ పురుషోత్తమలాల్‌గోయల్ వీరు ప్రకటనపై సంతకాలు చేశారు.

కుటుంబ నియంత్రణ లాటరీ: మంత్రిచే బహుమతులపంపిణీ

కడప, డిసెంబరు 20 : రాజంపేట ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నవారికి ఒక లాటరీ ఏర్పాటు చేశారు. ఈ లాటరీలో గెలుపొందినవారికి రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఇటీవల బహుమతులను పంపిణీచేశారు. జిల్లా అదిషనల్ ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వెంకటరెడ్డి తెలియజేశారు.

యర్రగుంటేలు గెలిచిన శ్రీ నల్లారి వెంకట సుబ్బయ్య ప్రథమ బహుమతి లభించింది. రు. 250 విలువను త్రాచ్చి స్టవ్‌ను బహుమతిగా ఇచ్చారు. రెండవ బహుమతి పొందిన నారాయణ నెల్లూరు నివాసి శ్రీ ఎస్. నారాయణ రు. 210 విలువచేసే త్రాచ్చి స్టవ్‌ను చ్చారు. రాజంపేటకు చెందిన శ్రీ వెంకటరమయ్యకు రు. 150 విలువచేసే స్టీలు బరియుక్ మూడవ బహుమతిగా చ్చారు మొత్తం రు. 1,6000 విలువచేసే బహుమతులను పంచిపెట్టారు.

రాజంపేట ఆస్పత్రిలో ఇంతవరకు 1,227 ఆపరేషన్లు జరిగాయని, ఆస్పత్రికి చెందిన సంక్షేమ సంఘం బహుమతుల పెట్టాన్ని సమకూరించిందని ఆయన తెలియజేశారు.

కుటుంబ నియంత్రణకు ప్రోత్సాహకరంగా వున్నందున ఈ పథకం ఇంకా కొనసాగిస్తామని జిల్లాకలెక్టర్ కుమారి జానకి కృష్ణ మూర్తి నొక్కిచెప్పారు. ఈ పథకానికి లాటరీ రు. 500 విరాళంగా ఇచ్చారు.

మార్కెట్ కమిటీ

కడప కేంద్రంగా 14 మంది సభ్యులతో ఒకప్రధానమైన మార్కెట్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఈ కమిటీ అధ్యక్షుడు శ్రీ మండ్ల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి. (స్వ. వి.)

సమితి సిబ్బంది పింఛన్ నిధి వర్ధమాన దేశాలకు బదిలీకై సిఫార్సు

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 19 : ప్రపంచం అంతర్జాతీయ కంపెనీలో పెట్టుబడి పెట్టబడిన ఐక్యరాజ్యసమితి సిబ్బంది పింఛన్ నిధిని వర్ధమాన దేశాలకు బదిలీ చేయాలని సమితి బడ్జెట్ విషయాల సంఘం కోరింది.

బడ్జెట్ విషయాల సంఘం తమ సమావేశం నిన్న రాత్రి జరిగింది. అంతర్జాతీయ కంపెనీలో సమితి నిధిని పెట్టబడి పెట్టడం సమితి లక్ష్యాలకు విరుద్ధమని న్యాయా చేసిన ప్రతిపాదనను సంఘం ఆమోదించింది.

సమితి సంస్థలన్నింటికీ సంబంధించిన ఈ నిధి వనరులను ఉపయోగించుకోవడానికి న్యాయా మరికొన్ని వర్ధమాన దేశాలు బదిలీ చేయాలని ప్రయత్నిస్తున్నాయి.

అంతర్జాతీయ కంపెనీల బాటాలో పెట్టుబడి పెట్టబడిన నిధులను, మరక్షణ సంబంధిత లాభసాటి అంశాల వరుసలపై వర్ధమాన దేశాలలో దేనిగా పెట్టబడి పెట్టబడేటట్లు చూడాలనిపించి ఈ సంఘం సమితి ప్రధాన కార్యదర్శి కాల్డర్ వాల్డ్‌హెయిమ్‌ను కోరుతూ తీర్మానం చేసింది. ఈ తీర్మానం సమితి సర్వసభ్యనిధి పథకం సమర్పించబడుతుంది.

అయితే నిధి నిర్వాహకులు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించవచ్చునని భావించబడుతున్నది. ఈ నిధి అమ్ముడయ్యే కొద్దీ కొత్త డాలర్లకు పైగా ఉంటాయని నిధికి సమీపించుకుంటున్న వారిలో ఇది ఇంత డబ్బుతో గురించిన వర్ధమాన దేశాలు పాశ్చాత్య దేశాలు ఈ సిఫారుపను తిరస్కరించడానికి యావచ్ఛక్తితో కృషి చేస్తాయని భావించబడుతున్నది.

సమితి సమావేశం పొడిగింపు

సమితి సర్వసభ్యసమితి నిన్న సమావేశం అవ్వవలసిన మంగళవారంలో ఆర్థిక సంబంధమైన అర్థసిద్ధాంతాలు చాలా ఉన్నందున సమావేశం కనీసం మరొక రోజు పొడిగించబడుతుంది.

కాగా ప్రపంచ ఆర్థిక పరిస్థితిని గురించి చర్చించడానికి సమితి సర్వ ప్రతినిధి సదస్సు వచ్చే మార్చిలో తిరిగి సమావేశమవ్వాలని వర్ధమాన దేశాలు వచ్చేవారం కోరవచ్చునని సమితికి సంబంధించిన వర్గాలకు తెలిపారు.

సమితిలో మొత్తం నూరు వర్ధమాన దేశాలున్నాయి. సమితి సభ్యత్వంలో ఎనిమిదింట రెండు వంతులు ఉంటుంది. సర్వ ప్రతినిధి సదస్సు తిరిగి సమావేశమవడానికి వీలుగా ప్రస్తుతానికి నిధానం మాత్రమే ప్రకటించాలని, వాయిదా వేయరాదని గత వారం ఈ దేశాలు అంగీకరించాయి.

వేమరాజు భానుమూర్తికి పద్మ విభూషణ అవార్డుకు సిఫార్సు

జలంధర్, డిసెంబరు 20: తెలుగు రచయిత శ్రీ వేమరాజు భానుమూర్తి కి పద్మభూషణ అవార్డు బహూకరించాలని పంజాబు సాహిత్య సమితి సమాప్తమందలి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సిక్కుల మత గ్రంథమైన 'ఆది (గ్రంథాన్ని' (గురుగ్రంథ సాహెబ్) శ్రీ భానుమూర్తి తెలుగులిపిలో వ్రాసినందుకు ఈ సిఫార్సు జరిగింది.

అంతేగాక శ్రీ భానుమూర్తి యొక్క ఈ సాహితీ కృషికి పరిణామ సూచకంగా గౌరవ డాక్టరేట్‌ను బహూకరించవలసిందిగా గూడా ఈ మండలి గురునానక్‌దేవ్ విశ్వవిద్యాలయాన్ని కోరింది.

ఢిల్లీకి బెంగాల్ నాయకుల రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 20: కేంద్ర నాయకులతో చర్చలకు పలువురు పశ్చిమబెంగాల్ నాయకులు ఆదివారం యిక్కడకు వచ్చారు. వారిలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ అరుణ్ కుమార్ మైత్రా, పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ నూరుల్ ఇస్లామ్, రాష్ట్ర మంత్రులు డా. జాయినాల్ అబేదిన్, శ్రీ తరుణ్‌కాంతిఘోష్, శ్రీ ఫణిభూషణ్ చౌదరి వున్నారు.

కుటుంబనియంత్రణ: ఉత్తమ గ్రంథానికి రు 5 వేల బహుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : కుటుంబ నియంత్రణపై ఇంగ్లీషులోగాని, మరేదైనా ప్రాంతీయభాషలోగాని 1975—76లో ప్రచురితమైన ఉత్తమ గ్రంథానికి లేదా కరపత్రానికి రు 5 వేల నగదు బహుమతి ఏర్పాటు చేయబడింది.

ఎంట్రీలు డిసెంబర్ 25 నాటికి జాతీయ ఆరోగ్యశాఖ కార్యదర్శులు చేరాలి. కుటుంబ నియంత్రణ అధికారి, సంబంధాలు, సమాచారశాఖ, విద్యాశాఖల ప్రతినిధులతో ఏర్పాటయ్యే సంఘం వాటిని పరీక్ష చేస్తుంది". అని రాత్రి యిక్కడ జారీ అయిన అధికార ప్రకటన వెల్లడించింది.

ఎంపిక చేయబడిన ప్రచురణ, సంఘం సిఫార్సుతో కుటుంబ నియంత్రణశాఖ శాఖ కార్యాలయాన్ని డిసెంబర్ 31 నాటికి చేరవలసివుంటుంది.

1976—77 కు గూడా యిదే నిధిచెల్లిన అవార్డు బహూకరించబడుతుంది.






రావుగోపాలరావు రసాల రహస్యం!
అన్నిరసాలసమ్మేళన సారం.....
మారుతీ